# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 30-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:131 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## త్వరలోనే యాప్..

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.

## 4 వేల టన్నుల బొగ్గు మాయం..

గనులలో నుంచి వెలికి తీసి డిపోలలో నిల్వ చేసిన బొగ్గు మాయమైంది. ఏకంగా 4 వేల టన్నుల బొగ్గు అటు డిపోలలో లేదు.. ఇటు అమ్మకాల లెక్కల్లోనూ కనిపించడంలేదు. మేఘాలయలో చోటుచేసుకుందీ ఘటన. అయితే, బొగ్గు మాయం కావడమే వింత అనుకుంటే దీనిపై ఆ రాష్ట్ర మంత్రి ఇచ్చిన వివరణ వింతల్లోకెల్లా వింతగా మారింది.




### ఉగ్రవాదుల మతం చూసి
# బాధపడొద్దు..

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్
- ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హోంమంత్రి ప్రసంగం
- తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా
- పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న
- ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హోంమంత్రి

న్యూఢిల్లీ,జూలై29,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు.

### ప్రధాని మోదీపై విరుచుకుపడిన
# సోనియాగాంధీ

- 'దైనిక్ జాగరణ్'కు వ్యాసం రాసిన సోనియాగాంధీ
- గాజా సంక్షోభంపై మోదీ మౌనాన్ని తప్పుబట్టిన సోనియా
- రాజ్యాంగ విలువలకు ద్రోహం చేస్తున్నారని మండిపాటు




### శ్రీవారికి కానుకగా 2.5 కిలోల బంగారు
# శంకు చక్రాలు

- చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ స్వామివారికి ఖరీదైన కానుక
- సుమారు రూ. 2.4 కోట్ల విలువైన బంగారు శంకు చక్రాలు సమర్పణ
- రంగనాయకుల మండపంలో అదనపు ఈఓకు అందజేసిన కంపెనీ ప్రతినిధులు




### అనాథలుగా మారిన చిన్నారుల
# జాబితా ఇవ్వాలి

- 22 మంది చిన్నారుల బాధ్యత స్వీకరించిన రాహుల్ గాంధీ
- ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు
- తల్లిదండ్రులు, కుటుంబాలను కోల్పోయిన చిన్నారులు
- ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించిన రాహుల్ గాంధీ




### హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తిన
# వరదలు..

- తెల్లవారుజామున కుండపోత.. మండి జిల్లాలో బీభత్సం..
- కొట్టుకుపోయిన వాహనాలు.. రోడ్లు ధ్వంసం
- లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి చేరిన వరద



జూలై29,(నిజం చెపుతాం) హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు తెల్లవారుజామున మండి జిల్లాలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాలను వరద ముంచెత్తింది. రోడ్లు ధ్వంసమయ్యాయి, వాహనాలు కొట్టుకుపోయాయి. వరద తగ్గిన తర్వాత బురదలో కూరుకుపోయాయి.

### ఏపీ కానిస్టేబుల్ ఫలితాలు
# వాయిదా

- తుది జాబితాను మరోసారి పరిశీలించాలని బోర్డు నిర్ణయం
- బుధవారం వెల్లడించనున్నట్లు ప్రకటించిన హోంమంత్రి అనిత
- 2022 లో 6100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




### నాగార్జున సాగర్‌కు
# భారీగా వరద

- శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు 2,01,743 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుత సాగర్ కు ఔట్ ఫ్లో 41,882 క్యూసెక్కులు
- ప్రస్తుత సాగర్ నీటి మట్టం 586.60 అడుగులు



జూలై29,(నిజం చెపుతాం) ఈ ఏడాది కృష్ణానదీ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసిన భారీ వర్షాలకు ముందస్తుగానే జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు జలాశయాలు గత వారంలోనే గరిష్ఠ స్థాయి మట్టాలకు చేరాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి అదనంగా వచ్చే వరదనంతా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 1,98,920 క్యూసెక్కుల మేర వరద పెరగడంతో నిన్న నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి 1,08,260 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు.

### యూపీలో
# ఘోరం

- యూపీలోని బాగ్‌పత్‌లో ఘటన
- భర్త సన్నీని సజీవదహనం చేసిన భార్య అంకిత




### నాగార్జున సాగర్ 14 గేట్లు
# ఎత్తివేత

- అవుట్ ఫ్లో 1లక్ష 18 వేల క్యూసెక్కులు దిగువకు
- ఇన్ ఫ్లో 2.28900 క్యూసెక్కుల నీటి విడుదల
- సాగర్ జలాశయం వద్ద పర్యాటకులు కేరింతలు
- ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్




### చైనాలో భారీ వర్షాలు
# వరదల బీభత్సం

- 34 మంది మృతి
- పలు ప్రాంతాలు జలమయం..విరిగిపడిన కొండచరియలు
- నేలకూలిన భారీ చెట్లు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు
- 80వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు




### సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి
# ఊరట

- నేడు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది




### బీసీ బిల్లు సాధన కోసం
# మూడు రోజుల దీక్ష




- బీసీ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేస్తానన్న కవిత
- ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు దీక్ష అంటూ ప్రకటన
- బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష

బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేయనున్నట్టు ఆమె తెలిపారు.

### లైంగిక వేధింపుల
# ఆరోపణలు

- డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వహిస్తున్న రుస్తుం భగ్వాగర్
- శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో కాక్‌పిట్ నుంచి అదుపులోకి తీసుకున్న పోలీసులు



# ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు..

సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు.పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హెూంమంత్రి నిలదీశారు.పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

# ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ

గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు.'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహెూమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు.2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస భవనాలు ధ్వంసమయ్యాయని, గాజా సామాజిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీవారికి కానుకగా 2.5 కిలోల బంగారు శంకు చక్రాలు

తిరుమల శ్రీవారికి ఓ సంస్థ ఖరీదైన కానుకలు సమర్పించింది. చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ బంగారు శంకు చక్రాలను అందించింది. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపలో కంపెనీ ప్రతినిధులు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి వీటిని అందజేశారు. శంకు చక్రాల విలువ సుమారు రూ. 2.4 కోట్లు ఉంటుందని అంచనా. అనంతరం ఏఈఓ వెంకయ్య చౌదరి దాతల్ని శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారికి చెన్నై భక్తులు అందించిన బంగారు శంఖం, చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2.5 కిలోల బంగారంతో తయారుచేసిన ఈ ఆభరణాలను ఆలయంలో స్వామివారికి అలంకరించనున్నారు.

# ఏపీ కానిస్టేబుల్ ఫలితాలు వాయిదా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల విడుదల వాయిదా పడింది. ఈ రోజు ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా చివరి నిమిషంలో ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు హెూంమంత్రి అనిత ప్రకటించారు. తుది జాబితాను మరోసారి పరిశీలించాలని పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ నిర్ణయించిందని, ఎలాంటి చిక్కులు రాకూడదనే ఉద్దేశంతోనే వాయిదా వేసినట్లు అధికార వర్గాలు అధికారవర్గాలు తెలిపాయి. ఈ రోజు ఫలితాలను పరిశీలించి బుధవారం విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.6100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022 జనవరి 22న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,09,579 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఎగ్జామ్ కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 5,03,487 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా, 4,58,219 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత మార్కులను ఓసీలకు 40%, బీసీలకు 35%, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 30 శాతంగా నిర్ణయించారు.

# చైనాలో భారీ వర్షాలు, వరదల బీభత్సం

చైనాలో భారీ వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. చైనా రాజధాని బీజింగ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ భారీ వర్షాలు, వరదల కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారని సమాచారం. దాదాపు 80 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.వరదల కారణంగా మియున్ జిల్లా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు మృతి చెందారు. హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో పలువురి ఆచూకీ గల్లంతైంది. లువాన్ పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడటంతో కొంతమంది ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. జనావాసాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నదుల్లో వరద ఉధృతి అధికంగా ఉండటంతో దిగువ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకటిమయంగా మారింది.ఈ భారీ వర్షాలు, వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని చైనా ప్రధాన మంత్రి లి క్వియాంగ్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అనాథలుగా మారిన చిన్నారుల జాబితా ఇవ్వాలి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతల కారణంగా అనాథలుగా మారిన 22 మంది చిన్నారుల ఆలన పాలన స్వీకరించేందుకు రాహుల్ గాంధీ ముందుకొచ్చారు. ఈ 22 మంది చిన్నారులు జమ్ము కశ్మీర్ లోని పూంఛ్ జిల్లాకు చెందినవారు. రాహుల్ గాంధీ ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా, పూంఛ్ ప్రాంతంలో తల్లిదండ్రులను, కుటుంబాలను కోల్పోయిన చిన్నారుల జాబితాను తనకు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, జమ్ము కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ హమీద్ 22 మంది చిన్నారులతో కూడిన జాబితాను రూపొందించి రాహుల్ గాంధీకి అందజేశారు.ఇక ఆ చిన్నారుల బాధ్యతను రాహుల్ గాంధీయే చూసుకుంటారని, వారికి గ్రాడ్యుయేషన్ వరకు విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ రాహుల్ భరిస్తారని హమీద్ వివరించారు. త్వరలోనే ఈ చిన్నారులకు తొలి విడత సాయం అందజేస్తామని చెప్పారు.

# యూపీలో ఘోరం..

యూపీలోని బాగ్‌నత్‌లో ఘోరం జరిగింది. భర్త సన్నీని భార్య అంకిత సజీవదహనం చేసింది. ప్రియుడు అయ్యూబ్ అహ్మద్, అంకిత మామ సుశీల్, బేబీ అనే వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టారు. దీంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... స్థానిక కందేరా గ్రామానికి చెందిన సన్నీకి గర్హీ కంగరాన్ గ్రామానికి చెందిన అంకితతో గతేడాది పెళ్లి అయింది. ఈ నెల 22న కావడీ యాత్రలో భాగంగా గంగా జలం తీసుకొచ్చేందుకు సన్నీ బైక్‌పై హరిద్వార్ వెళ్లాడు. అయితే, కంగరాన్ గ్రామ రోడ్డు సమీపంలో నలుగురు వ్యక్తులు సన్నీ బైక్‌ను ఆపి, అతనిపై దాడికి పాల్పడ్డారు.

# సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి() ఊరట లభించింది. పెద్దిరాజు వేసిన కేసులో ఇప్పటికే రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్ తెలంగాణ హైకోర్టును క్వాష్ చేసింది. హైకోర్టు ఆదేశాలను పెద్దిరాజు సుప్రీంకోర్టులో( సవాల్ చేశారు. నేడు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.తెలంగాణ హైకోర్టు( సిట్టింగ్ న్యాయమూర్తిపై అసభ్యకరమైన ఆరోపణలు చేసినందుకు సుప్రీంకోర్టు మంగళవారం ఒక వ్యాజ్యందారునికి, అతని న్యాయవాదులకు కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. పిటిషనర్, అతని న్యాయవాదులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, పిటిషన్ ఉపసంహరణకు అనుమతించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ ఎన్ పెద్ది రాజు, న్యాయవాది-ఆన్-రికార్డ్ రితేష్ పాటిల్ ద్వారా దాఖలు చేసిన బదిలీ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్, న్యాయమూర్తి కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.

# నాగార్జున సాగర్ 14 గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్, విజయక్రాంతి: గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.. దీంతో దిగువనున్న ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో.. రెండు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.. ఈ నేపథ్యంలో మంగళవారం నాగర్జున సాగర్ ప్రాజెక్ట్(14గేట్లను ఐదు ఫీట్ల మేరకు ఎత్తి దిగువకు నీటి విడుదల మంగళవారం ఎత్తివేశారు. 18 ఏళ్ల తర్వాత నాగర్జున సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తారు. నాగార్జునసాగర్ గేట్లను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు వరద ఉధృతి భారీగా కొనసాగుతోంది.. ఇన్‌ఫ్లో 2'28'900 ఔట్‌ఫ్లో 1లక్ష 18 వేల క్యూసెక్కులు ఉంది.. ప్రస్తుత నీటిమట్టం 586.40 అడుగులు ఉంది.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. 18 ఏళ్ల తర్వాత తొలిసారి జూలైలో క్రస్ట్ గేట్లు తెరుచుకున్నాయి.ఈ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ తో పాటు పలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 590 అడుగులు(312.04 టీఎంసీలు)కాగా,ప్రస్తుతం అది 586.60 అడుగులకు చేరుకుంది. గేట్లు ఎత్తిన దృష్ట్యా,ప్రాజెక్టు దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలతో సూచనలు జారీ అయ్యాయి. 18 సంవత్సరాల విరామం తర్వాత,ఈసారి నెల రోజుల ముందుగానే నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయడం విశేషం.

# బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష

బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేయనున్నట్టు ఆమె తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నాను కేవలం బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న డ్రామాగా ఆమె పేర్కొన్నారు. అటు, బీజేపీ నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకుని తిరుగుతున్నారని కవిత దుయ్యబట్టారు.

# లైంగిక వేధింపుల ఆరోపణలు..

చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణలతో భారత సంతతికి చెందిన కోపైలట్ రుస్తుం భగ్వాగర్‌ను అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో అతడిని కాక్‌పిట్ నుంచే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వహిస్తున్నాడు.డెల్టా సంస్థకు చెందిన బోయింగ్ విమానం మిన్నియాపోలీస్ నుంచి బయలుదేరి శాన్‌ఫ్రాన్సిస్కోలో ల్యాండ్ అయింది. విమానం ఆగిన కాసేపటికి పోలీసులు కాక్‌పిట్‌లోకి దూసుకొచ్చి భగ్వాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. హఠాత్ పరిణామానికి ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారు.భగ్వాగర్ తప్పించుకునే అవకాశం ఉందని భావించిన పోలీసులు గోప్యంగా అరెస్టు ప్రక్రియను చేపట్టారు. చిన్నారులపై లైంగిక వేధింపుల ఆరోపణలపై ఈ ఏడాది ఏప్రిల్ నుంచి విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ఆదివారం అతడిని అరెస్టు చేశారు. డెల్టా సంస్థ ఈ అరెస్టుపై స్పందించింది. అనైతిక ప్రవర్తనను తమ సంస్థ ఏమాత్రం సహించదని, అతడిపై వచ్చిన అభియోగాలు తమను దిగ్భ్రాంతికి గురిచేశాయని పేర్కొంది. అతడిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

# జన్ ఆరోగ్య సమితి కమిటీ సమావేశం

**- డాక్టర్ యనగందుల నాగరాజు**
**- వైద్యాధికారి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నాగారం**

నాగారం జులై 29.నిజం చెపుతాంప్రాధమిక ఆరోగ్య కేంద్రం నాగారం యందు వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు అధ్యక్షతన జన్ ఆరోగ్య సమితి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది .ఆరోగ్య సిబ్బంది విధిగా గ్రామంలో, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,ప్రతి పాఠశాలలో సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి కృష్ణా శర్మ,హెల్త్ ఎడ్యుకేటర్



విమలమ్మ, సూపర్ వైజర్ రామచంద్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# తడి చెత్త,పొడి చెత్త, వర్మికంపోస్ట్ పై అవగాహన కల్పిస్తున్న.

**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల, జూలై 29 /నిజం చెపుతాం న్యూస్: మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 58వ రోజు మంగళవారం 13 వార్డులో తడిచెత్త, పొడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారీ చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అరికట్టవచ్చన్నారు. అనంతరం 14వ వార్డులోని బైపాస్ రోడ్డు వెంట మొక్కలు నాటారు.



కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, వార్డుల అధికారులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆర్. ఓ. శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేత

నేరేడుచర్ల, జూలై 29/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పిఓడబ్ల్యూ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఆర్ ఓ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని కోరుతూ వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మీ, ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మ, మండల,




పట్టణ అధ్యక్షురాలు మరియమ్మ, శ్యామల, మీసాల సుజాత, నాగేంద్ర పసుపులేటి మల్లేశ్వరి, సరికొండ తదితరులు పాల్గొన్నారు

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి.

**- ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా ఇంచార్జ్ సురేష్.**



నేరేడుచర్ల, జులై 29/నిజం చెపుతాం న్యూస్:చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రుద్రపోగు సురేష్ .హాఅన్నారు మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని చేయూత పెన్షన్ దారుల మండల సమావేశ%శీ% ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ అధ్యక్షతననిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆగస్టు 1న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ఫంక్షన్ లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశానికిహా హా పద్మశ్రీ మందకృష్ణ హాజరవుతున్నారనికనుకనియోజకవర్గంలోని చేయూత పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు , వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గద్దం కాశీం, జిల్లా అధ్యక్షులు చింత సతీష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అధికార ప్రతినిధి పాల్వాయి ఉదయ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఇన్చార్జి గజ గంటి రాము,వికలాంగుల హక్కుల పోటు సమితి నియోజకవర్గ నాయకులు ఇంద్రాల పిచ్చయ్య ,కాలం శ్రీనివాసరావు ,బంటు పుల్లయ్య,మహిళా నాయకురాలు వల్లెపు రూపా రాణి, వీర నాగలక్ష్మి ప్రశాంతి, గోపి ,రాజు ప్రదీప్, లక్ష్మణరావు, పల్లెపంగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 29(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన కొట్టంల సత్యనారాయణ గారికి 60,000 రూపాయలు, పోశెట్టి అంజయ్య గారికి 45,000 రూపాయల వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు పోచయ్య, శ్రీను,శంకర్ నాయక్, సంతోష్ కురుమ,కిషన్ నాయక్,శంకర్,ఉప్పరి నారాయణ, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# జాన్ పహాడ్ మేజర్ కాలువకి నీటి విడుదల చేసిన ఎన్ఎస్పి. ఏ.ఈ లు ప్రసన్న, నవీన్





నేరేడుచర్ల, జూలై 29 (నిజం చెపుతాం న్యూస్): నాగార్జున సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని జానపహాడ్ మేజరకు మంగళవారం ఏఈలు ప్రసన్న, నవీన్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జానపహాడ్ మేజర్ పరిధిలో సుమారు 33 వేల ఏకరాల ఆయకుట్టు సాగు అవుతుందన్నారు. దానిలో భాగంగా ప్రస్తుతం 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, మరో 100 క్యూసెక్కుల నీటిని కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. కాల్వ చివరి భూములకు సైతం నీరందుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు రాము, లక్ష్మయ్య, ఫవర్ ప్లాంట్ సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, రవిందర్ రెడ్డి, కోటిరెడ్డి, రైతులుతదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్





జగిత్యాల, జూలై 29 (నిజం చెపుతాం). మంగళవారం రోజున బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాద్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం అయినందున దొమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రాము, డిపిఓ మదన్ మోహన్, .భాస్కర్, ఎమ్మార్వో సుజాత, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# బి అర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గా నిమ్మల సురేష్ గౌడ్



నకిరేకల్ జులై 29 ( నిజం చెపుతాం)శాలిగౌరారం బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గా నిమ్మల సురేష్ గౌడ్ ని నియమిస్తున్నట్టు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ తెలియజేశారు. ఉపాధ్యక్షులు గా తాటిపాముల హేమాద్రి, ప్రధాన కార్యదర్శి గా కంది వీరసోములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐతగోని వెంకన్న గౌడ్, చాడ హతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుజిలాల్ శేఖర్ బాబు, మండల యూత్ అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, బట్ట వీరబాబు, బండారు మహేష్, రాపాక రాజు, బట్ట చిన్న సైదులు, రూపాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బాపునగర్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్




అంబర్పేట్: జూలై 29( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నటువంటి ప్రాంతంలో బాపునగర్,చెన్నారెడ్డి నగర్ లో డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ సంబంధిత జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులను పిలిపించడంతో, కార్పొరేటర్ సంబంధిత సిబ్బంది ద్వారా తాత్కాలికంగా మురుగునీరుని శుభ్రం చేయించి,సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయాలని తెలియజేశారుఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అంబర్ పెట్ చెన్నారెడ్డి నగర్ లో గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన రోడ్ కావడంతో రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి వాహనదారులకు,పాదా చారులకు ,స్థానిక బస్తి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో, లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కి తెలియజేసి ఎమ్మెల్యే చొరవతో దాదాపు 30 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నటువంటి విషయం అందరికీ తెలిసిందే నూతన సిసి రోడ్డు పనుల్లో భాగంగా లినూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేసేటటువంటి కాంట్రాక్టర్ ఆకస్మికంగా మరణించడం వల్ల ,మరియు ఇటీవల గత వారం పది రోజులుగా భారీ వర్షాలు పడడంతో చెన్నారెడ్డి నగర్ లో మురుగునీరు పొంగడం జరిగింది, లిఎమ్మెల్యే చొరవ తీసుకొని నూతన కాంట్రాక్టర్ ని ఏర్పాటు దిశగా చొరవ తీసుకోవడం వలన త్వరలోనే నూతన మ్యాన్ హోల్స్ నిర్మించి సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం శ్రీధర్,డిజిఎం విష్ణువర్ధన్ రెడ్డి,ఏఈలు ప్రదీప్ కుమార్,శ్రీగంద్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్,చలం,చిమ్మి,ధరం, జాకీ బాబు,మహేష్ ముదిరాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబనికి 5000/- ఆర్ధిక సాయం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.యస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి**



మోటకొండూరు: జూలై 29(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గంధమల్ల గౌరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్ధిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు లవై.యస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,పచ్చిమట్ల మహేష్ కుమార్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మాధవి బాబు,ఎమ్మె కృష్ణ,పచ్చిమట్ల రాజు గౌడ్,గంధమల్ల శ్రీను,వల్లాల వెంకటేశ్,నాగరాజు, ఇమ్మడి నవీన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జియాగూడలో పర్యటించిన డీసీ...




గండిపేట్ జూలై 29 (నిజం చెపుతాం): కార్వాన్ సర్కిల్ లోని జియాగుడ కమేళ వద్ద డిప్యూటీ కమిషనర్ షఫీ ఉల్లా మంగళవారం పర్యటించారు. కార్వాన్ డివిజన్ లోని జియగూడ కామేళ దరియా బాగ్ లో పలు ప్రాంతాల్లో పేరుకపోయిన చెత్తను సిబ్బందితో తరలించి, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. వర్షాల కారణంగా రోగాలు ప్రభులుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ పరి శుభ్రత పాటించాలని ఈ సందర్భంగా డీసీ కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం హెచ్ ఓ ఇర్షాదు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పశు రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కోవాలి...

**- కంగ్టి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ముస్తాక్**



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 29(నిజం చెపుతాం )వర్షాకాలంలో కొత్త చిగురు మేత మేయడం వలన పశువులకు గొర్రెలకు. మేకలకు జబ్బవాపు. గొంతు వాపు చార్మ వ్యాధుజలు వచ్చే అవకాశం ఉంటుందని. రోగం వచ్చాక చికిత్సకంటే నివారణ ముఖ్యం అని దానికోసం పశువులు ఉన్న ప్రతి రైతు నివారణ టీకాలు వేసుకోవాలని కంగ్టి మండల పశు వైద్యాధి కారి డా ముస్తాక్ అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని రామ్తీర్త్ గ్రామంలో జిల్లా పశు సంవర్ధక శాఖ మరియు పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. రైతులు తాం పశువుల ఆరోగ్యం. పోషణ పట్ల జాగ్రత్తగా ఉండాలని రోగాల బారిన పడక ముందే కాలను గుణంగా నివారణ టీకాలు వేసుకోవాలని. ఏదైనా సమస్య ఉంటే మాకు గాని స్థానిక గోపాల మిత్రకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గోపాల మిత్రలు రాజేందర్. మొహస్. మోహిన్. అలీమ్. గ్రామ పెద్దలు. రైతులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వార్డులో ఏసీ వేసుకుని వైద్యుడి నిద్ర..

ఉత్తరప్రదేశ్ లోని మేరఠ్ లో విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి చేరిన ఓ బాధితుడు వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా మృత్యువాత పడ్డాడు. సమయానికి వైద్యం అందక స్ట్రెచర్ పైనే కన్నుమూశాడు. ఓవైపు రక్తమోడుతూ బాధితుడు ఆర్తనాదాలు చేస్తున్నా.. భుజాన చంటిబిడ్డతో బాధితుడి భార్య ప్రాధేయపడుతున్నా వైద్యుడు మాత్రం నిద్ర నుంచి లేవలేదు. ఎమర్జెన్సీ వార్డులో సేవలందించాల్సిన వైద్యుడు ఏసీ వేసుకుని మరీ నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం పోయిందని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో ఉ

## ఇందిరమ్మ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు



ఆలేరు జూలై 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం నాడు ఆలేరు మండలంలోని మంతపురి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.పనుల నాణ్యతను కచ్చితంగా పాటించాలనీ,నిర్దేశిత గడువుల్లో ఇంటి నిర్మాణాలను ముగించాలనే ఆదేశాలు ఇచ్చారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్,ఎంపీవో అనురాధ,హౌసింగ్ ఏఈ జ్యోతి,మంతపురి గ్రామ ప్రత్యేక అధికారి పి.చైతన్య,పంచాయతీ కార్యదర్శి జి.శ్రీకాంత్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

**- సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని మరియు డి అడిక్షన్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ సారా**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)మంగళవారం నాల్సా ( డాన్ - డ్రగ్ అవేర్నెస్ అండ్ వెల్నెస్ నావిగేషన్ ఫర్ ఏ డ్రగ్ - ఫ్రీ ఇండియా) స్కీం, 2025 లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డి అడిక్షన్ సెంటర్లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. డ్రగ్స్ కు అలవాటు పడి, డి అడిక్షన్ సెంటర్లో చికిత్స పొందుతున్న వారు లేదా చికిత్స తీసుకోవాలి అనుకుంటున్న వారు మెరుగైన వైద్యం,ఉచిత న్యాయ సహాయం మరియు సలహాల గురించి క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటీర్లు ప్రతాపరెడ్డి (9666909829), అరుణ(6301036206) ద్వారా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ను సంప్రదించవచ్చని తెలియజేశారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారిని సంస్థ దృష్టికి తీసుకువస్తే వారిని రీహాబిలిటేషన్ లేదా డి అడిక్షన్ సెంటర్లో చికిత్స ఇప్పించడానికి సంస్థ ద్వారా సహాయం అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా నాల్స హెల్ప్ లైన్ నెంబర్ 15100, నేషనల్ నార్కోటిక్ హెల్ప్ లైన్ నెంబర్ 1933 మరియు రీహాబిలిటేషన్ అండ్ కౌన్సిలింగ్ డ్రగ్ అడిక్షన్ నుండి కౌన్సిలింగ్ కొరకు 14446 ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ సైకియాట్రీ మరియు డి అడిక్షన్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ సారా, ఆస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జావిద్ మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల్లో ధరల వివరాలు రాసిపెట్టాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపాలిటీలోని సంకల్ప్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలను, మదనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ దుకాణం బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. అంతేకాకుండా ఆన్లైన్ పి.ఓ.ఎస్ పోర్టల్ లో నిక్షిప్తం అయివున్న ఎరువుల నిలువులను పరిశీలించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. డి. ఎ పి,యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో నిక్షిప్తం చేయాలని, అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఎ.డి. ఎ దామోదర్ ను ఆదేశించారు.అంతకుముందు మదనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, జిల్లా వైద్య అధికారి అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల నిల్వలు, ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. గర్భిణుల ఎ. ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తె ఎలిజా పరీక్షలకు టి హబ్ కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మదనపూర్ తహసిల్దార్, వ్యవసాయ శాఖ ఎ.డి. ఎ దామోదర్, మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత









**- హుజూర్ నగర్ నియోజకవర్గం ని రాష్టంలోనే నెంబర్ గా చేస్తా**
**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు**
**- రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**

హుజూర్ నగర్ జులై 29 నిజం చెపుతాం న్యూస్ పేదవారికి కడుపు నింపి ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమాలన్ని మించిన సంక్షేమ పథకాలు భారత దేశ చరిత్రలో లేవన్ని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణం కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో లబ్ధిదారులకి నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పంపిణి చేసిన ఉగాది పర్వదినం నిలిచి పోతుందని,అలాగే తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణి సూర్యాపేట జిల్లా నుండి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా నుండి ప్రారంభించిన రెండు పథకాలు చరిత్ర లో గేమ్ చెంజర్స్ గా నిల్చిపోతాయని అన్నారుగతంలో 10,600 కోట్లు ఖర్చు పెట్టి 89.95 లక్షల కార్డులకి 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం పంపిణి చేస్తే ప్రజాధనం దుర్వినియోగం అయిందని, అందుకే పేద వారి కడుపు నింపేలా 13,000 కోట్లతో 97.90 లక్షల కార్డులకి 3.10 కోట్ల మందికి కేజీ 57 రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణి చేస్తున్నామనిఅన్నారు రైతులకి సన్న వడ్లు పండించేందుకు బోనస్ 500 ఇస్తున్నామని, సన్న వడ్లు సేకరించి మిల్లింగ్ చేసి దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారు కడుపు నిండా తినేలా రాజకీయాలకి అతీతంగా నూతన కార్డులు,సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని తెలిపారుచింతలపాలెం మండలంలో గతంలో 12,000 కార్డులుంటే 1116 కొత్తగా ఇచ్చామని, గరిడేపల్లి మండలంలో పాతవి 17000 ఉంటే కొత్తవి 2446,హుజూర్నగర్ లో పాతవి 18000, కొత్తవి 2300, మట్టంపల్లి మండలంలో పాతవి 13,800 ఉంటే కొత్తవి 1400,మేళ్లచెర్వులో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1200,నేరేడుచర్ల లో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1700 అలాగే పాలకీడులో 7000 పాతవి ఉంటే 812 కొత్తవి మొత్తం 11,000 కార్డులు నూతనంగా మంజూరు చేశామని దీని ద్వారా 52,000 మందికి సన్న బియ్యం తినే హక్కు కల్పించామని తెలిపారు.18 సంవత్సరాల తర్వాత జూలై మాసంలో సాగు నీరు వదలటం జరుగుతుందని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఇందిరా గాంధీ ప్రారంభించారని నేటికీ చెక్కు చెదరలేదు అని తెలి పారు 396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు అందించే రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ దొండపాడు 2 కి క్యాబినెట్ ఆమోదం తెలపటం జరిగిందని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గం ని రాష్ట్రములోనే నెంబర్ 1 గా చేస్తానని మంత్రి ఈ సందర్బంగా తెలిపారుఇంచార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లు ఒక్క కార్డు, ఇల్లులు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంట్, ఉచిత బస్సు, ఉద్యోగాలు,ఇలాంటి మంచి సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషితో ప్రతి పేదవారికి ఆహార భద్రత కల్పించే సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభించటం మన అదృష్టం అని అన్నారు. కార్డులు రాని వారు ఎవరు అందిలోన పడాల్సిన అవసరం లేదు అని అర్హులైన అందరు రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ ఈ సందర్బంగా సూచించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్ చౌహాన్,జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ మోహన్ బాబు,తహసీల్దార్ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

**-42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి**
**-బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, గంధమల్ల రిజర్వాయర్ పూర్తి చేయుటకై ఉద్యమాలకు సిద్ధం కావాలి**
**-ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు..**
**-సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి**






వలిగొండ జూలై 29 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవే పెట్టడంతో అందులో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తెలిపిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్లో దాని ప్రవేశ పెట్టకుండా ఆడుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. మంగళవారం సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభ సందర్బంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని, వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరుతో చంపడం అటవీక న్యాయమా? అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అని అన్నారు. గత పదేళ్లు రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూలల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని అన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్నదని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని, అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వంలో బునాదిగాని కాలువకు పూర్తి చేయక పోవడంతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు.ఈ మహాసభకు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, చేడే చంద్రయ్య, అధ్యక్ష వర్గం వహించగా మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలోగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, నాయకులు పులిపలుపుల మల్లేష్, పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, కోయగూర రామ్ మల్లు, సుద్దాల సాయికుమార్, బోడిగే సుదర్శన్, బోడ సునీత, మారోజు నరసింహ చారి, నార్కట్ పల్లి మచ్చగిరి, ఆంజనేయులు, బంధయ్య, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, చొప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రుణాలు చెల్లించిన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరగాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో చేనేత రుణాలు పొంది బ్యాంకులకు పూర్తిగా తిరిగి చెల్లించిన కార్మికులు రుణ మాఫీ కొరకు తగిన ఆధారాలతో ఎ .డి. హ్యాండ్లూమ్ గోవిందయ్యను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 1, 2017 నుండి మార్చి 2024 మధ్య కాలంలో చేనేత రుణాలు తీసుకున్న 252 మంది కార్మికులు, తీసుకున్న రుణాలను బ్యాంకులకు తిరిగి చెల్లించిన 86 మంది కార్మికుల రూణ మాఫీ కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, కానీ రుణాలు పూర్తిగా చెల్లించిన కార్మిలు 86మంది కాకుండా ఇంకా ఎవరైనా ఉంటే తగిన ఆధారాలతో ఎ .డి హ్యాండ్లూమ్ గోవిందయ్య ఫోన్ నం. 95737 30056 కు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.రుణాలు చెల్లించిన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరగాలని, ఏ ఒక్కరు తప్పిపోవడానికి వీలు లేదని తెలిపారు. నిర్ణిత కాలంలో చేనేత రుణాలు పొంది రుణ మాఫీ జాబితాలో పేర్లు లేని కార్మికులు వారం రోజుల్లో ఎ .డి. హ్యాండ్లూమ్ ను సంప్రదించాలని సూచించారు. చేనేత రుణాలు పొందిన దానికి అనుగుణంగా గరిష్టంగా ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# వికలాంగులకు ఉచిత ఆపరేషన్స్

**- మామిడి భీమ్ రెడ్డి హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)నేడు రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో సమావేశం అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ,డిసెబులు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్, డాక్టర్ కీర్తన యాదవ్ మరియు ప్రీటి ఫౌండేషన్ గోపాల్ సింగ్ ప్రమోద్ గారు.డిసెబులు ఫౌండేషన్ ద్వారా జరిగే ఈ గొప్ప కార్యక్రమం చాలా మంది వికలాంగులకి ఉపయోగపడుతుంది అని చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్ తెలిపారు. అదే రోజు మహావీర్ వికలాంగుల సహాయ సమితి ద్వారా వికలాంగులకి ఆర్టిఫీషియల్ లింబ్స్, కాలిఫెర్స్,ట్రైసైకిలు ఇస్తారు అని తెలియచేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ మాసాబ్ ట్యాంక్ లోని బ్లడ్ బ్యాంక్ నిర్మాణం గురించి, ప్రధాన మంత్రి జనరిక్ మెడిసిన్ గురించి వివరించారు.

# దాతల దౌత్యం...షారాజిపేట జెడ్పీ స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ




ఆలేరు జూలై 29 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షారాజిపేటలో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు,షూస్,ఐడి కార్డులు,బెల్టులు వివిధ దాతల సహకారంతో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.జ్యోతి రాజు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో బావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడా దుస్తులను రచ్చ రామ్ నరసయ్య,షూస్‌ను చిలుకు స్వామి,ఐడి కార్డులు మరియు బెల్టులను జి.అనూజ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి పలువురు నాయకులు మరియు అతిథులు పాల్గొన్నారు.వారిలో లక్ష్మి,వెంకటయ్య,పుట్టల జ్యోతి,కంతి నాగరాజ్,చిలుకు కిష్టయ్య,గడసంతల ధుసూదన్,కాంతారావు,శ్రీనివాస్,కృపాకర్,రాజేశ్వర్,సంగీత,దయాకర్,దివాకర్, ఎలేంద్ర తదితరులు ఉన్నారు.క్రీడా దుస్తులు పంపిణీ

# గొర్రెల మేకల ఆరోగ్య రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కాపరులు

ఆలేరు జూలై 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామాల్లో గొర్రెలు,మేకల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన నట్టల మందులు మరియు సీజన్ వారీగా వచ్చే మూతి వాపు,పురురోగాలకు టీకాలు తక్షణం అందించాలని జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెడి గారికి వినతిపత్రం సమర్పించారు.గతంలో సంవత్సరానికి మూడుసార్లు నట్టల నివారణ మందులు వేసేవారు.కానీ గత రెండు సంవత్సరాలుగా ఇవి ఇవ్వకపోవడంతో గొర్రెల ఎదుగుదల ఆగిపోయిందని,ఆరోగ్య సమస్యలు పెరిగాయని వారు పేర్కొన్నారు.చిటిక,అమ్మతల్లి వంటి సీజనల్ వ్యాధులకు పశువుల దవాఖానాల్లో మందులు అందుబాటులో లేకపోవడంతో గొర్రెల కాపరులు ప్రైవేట్ మెడికల్ షాప్‌లకు వేల రూపాయలు ఖర్చు చేసి మందులు కొనాల్సి వస్తోందని,వాటిలో నాణ్యత కూడా లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పశువుల దవాఖానాల్లో నాణ్యమైన మందులు ఉచితంగా అందించాలన్నారు.అలాగే యాక్సిడెంట్లు లేదా తీవ్రమైన వ్యాధుల వల్ల గొర్రెలు చనిపోతే బీమా సౌకర్యం కల్పించాలి,గ్రామాల సొసైటీలకు ఒకేసారి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి,ఎం.ఎల్.ఎం లోన్లకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వెంటనే లోన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ,ఉపాధ్యక్షులు జల్లి నరసింహ,ప్రధాన కార్యదర్శి సోము రమేష్ యాదవ,హక్కుల విద్యావంతుల జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్,బోనగిరి మాజీ అధ్యక్షులు ఊదరి నరసింహ,పాక జమ్మయ్య,పాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

**- పట్టణ అధ్యక్షులుగా కడమంచి శేఖర్**
**- పట్టణ ప్రధానకార్యదర్శిగా సురేష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)వనపర్తి టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో మంగళవారం వనపర్తి పట్టణ టీబ్ల్యూ జేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులుగా కడమంచి శేఖర్, ఉపాధ్యక్షులు గా చాంద్ పాషా,ప్రధానకార్యదర్శి సురేష్, కోశాధికారిగా సిరిగిరి శివ,కార్యదర్శి గా ఉపాధ్యక్షు లు ఎండి ముజీద్ లను ఎన్నుకున్నారు.సంఘం గౌరవ సలహాదారులుగా బంకల రవీందర్, ఎర్రమన్ను బాలరాజ్ లు నియమించారు.నూతన పట్టణ కమిటీ సభ్యులను టీబ్ల్యూ జేఎఫ్ జిల్లా నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు ఆంబటి స్వామి, రామకృష్ణారెడ్డి లు వనపర్తి పట్టణంలో టీబ్ల్యూ జేఎఫ్ ను బలమైన శక్తి గా ఎదిగించుటకు పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి అవగాహన కల్గించే వార్త కథనాలను రాయాలన్నారు.అదే విధంగా ప్రభుత్వ పథకాలకు ప్రజలకు అందకుండా పక్కదారి పడుతే లోతైన ఆలోచనతో అధికారులను, నాయకులను ఆలోచింపజేసే వార్తలు రాసి గుర్తుంపు తెచ్చుకోవాలన్నారు.అదే విధంగా జర్నలిస్టు ల ప్లాట్లు హెల్త్ కార్డ్ లు, ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ ల కోసం ప్రజాస్వామితంగా పని చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టు లకు ప్రభుత్వ పథకాలు అందే విదంగా కృషి చేయాలని వారు కోరారు.వనపర్తి జిల్లాలో14 మండలాల్లో టీబ్ల్యూ జేఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు.త్వరలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటు కూడా జరుగుతుందని ఆయన వారు చెప్పారు,టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెడరేషన్ నేడు జిల్లాలోని పెద్ద జర్నలిస్టుల సంఘంగా అవతరించ నుందని వారు వెల్లడించారు. అందరి కృషి, పట్టుదలతో సంఘాన్ని బలోపేతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవి శివన్న యాదవ్, ప్రచార కార్యదర్శి శాంతి సుజిత్, జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ సాగర్, టీబ్ల్యూ జేఎఫ్ నాయకులు వెంకన్న శెట్టి, చెన్నయ్య, పెబ్బేరు రవి, రవీంధ్ర నాయుడు, గుడిసే రాముడు చెన్నయ్య తదితర జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తాం

**- దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి పునరావాస కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేసారు. అదేవిధంగా పునరావాస కేంద్రంలో వడ్డెర కమిటీ హాలు, యాదవ కమిటి హాలు, హమాలి కమిటీ హాలు ఒక్కోటి రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవనాలకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు కెనాల్ పనులు సైతం పూర్తి అయినప్పటికీ 10 సంవత్సరాల్లో కానాయపల్లి గ్రామ నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు, ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఇవ్వలేక పోయారని గత పాలకులను విమర్శించారు.తాను ఎన్నికల సందర్భంగా గెలిచాక నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు ముందుగా నేడు సకల సౌకర్యాలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.గ్రామం నుండి పాఠశాల దూరం అయినందున కానయపల్లి గ్రామం తరలించే వరకు విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానాయపల్లి పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం జరుగుతుందని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు.అదేవిధంగా త్వరలోనే కానాయపల్లి నిర్వాసితులకు ప్లాట్లు ఇచ్చి వారికి రావాల్సిన నష్ట పరిహారం సైతం ఇప్పించి ప్రస్తుతం ఉన్న స్థలం నుండి గ్రామాన్ని పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతోందన్నారు. శంకర్ సముద్రం ప్రాజెక్టు నుండి కుడి కాలువ ద్వార 12 గ్రామాల్లోని 8 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న కానాయపల్లి ప్రాథమిక పాఠశాలను పునరావాస కేంద్రంలో కొత్తగా నిర్మించిన భవనంలోకి ఈ రోజు మార్చడం జరిగిందని ఇందుకు సహకారం అందించిన దేవరకద్ర శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కానాయపల్లి పాఠశాలలో ఎ.ఐ కంప్యూటర్ విద్యను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంత మంచిగా, విశాలంగా ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఎక్కడా లేదని కొనియాడారు. పాఠశాలలో 129 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు.శంకర్ సముద్రం నిర్వాసితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటానని తెలిపారు.పాఠశాల ఆవరణలో శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పి. ప్రశాంత్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కృష్ణా రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ






**- దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)మంగళవారం దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మున్సిపాలిటీలోని బి పి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కొత్తకోట మండలానికి సంబంధించిన కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు.ఆరోగ్యశ్రీ పథకం రావాలంటే ఖచ్చితంగా రేషన్ కార్డు ఉండాల్సిందే అని, అర్హత ఉండి రేషన్ కార్డు లేనందువల్ల నష్టపోయారని గుర్తు చేశారు. గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు.ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల వద్దకే అధికారులు వెళ్లి ప్రజల అవసరాలు తీర్చడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహించి అధికారులు గ్రామాలకు వెళ్లి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలు పరిష్కరించారని చెప్పారు.కొత్తకోట మండలంలో 1018 కొత్త రేషన్ కార్డులు, అదేవిధంగా పాత రేషన్ కార్డులు ఉండి అదనంగా భార్య పిల్లల పేర్లు చేర్చిన కార్డులు 3322 వెరసి 4340 కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో 6443 మంది లబ్ధిదారులు నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులో జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతుందని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళల ద్వారా ఉచితంగా 200 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకు ఆర్టీసీ కి రూ. 6630 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని వాటిని అసంపూర్తిగానే వదిలేశారని వాటిని సైతం ఇప్పుడు ఈ ప్రభుత్వం పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం మహిళలకు సహకారం అందిస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారు బియ్యం తీసుకోవడానికి రేషన్ షాపుకు కార్డు తీసుకుపోకుండానే కేవలం కార్డు యజమాని వెలి ముద్ర వేస్తే బియ్యం ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారులు కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, మదనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...

**- లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేయనున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి**
**- ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది**

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 29 (నిజం చెపుతాం)ఏదుల మండలం చీర్కపల్లి గ్రామం అనుసంధాన గాంధీ నగర్ కు చెందిన దేవరి రేణుక భర్త ఎల్ల స్వామి ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తయిన సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు.ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రలు అందించి సత్కరించనున్నారు.కావున ఇట్టి కార్యక్రమానికి ఏదుల, రేవల్లి, గోపాల్పేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ పెద్దలు, పార్టీ శ్రేణులు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పీసీసీ సభ్యులు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ



అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

# గొర్రెల మేకల ఆరోగ్య రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కాపరులు



ఆలేరు జూలై 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామాల్లో గొర్రెలు,మేకల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన నట్టల మందులు మరియు సీజన్ వారీగా వచ్చే మూతి వాపు,పురురోగాలకు టీకాలు తక్షణం అందించాలని జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెడి గారికి వినతిపత్రం సమర్పించారు.గతంలో సంవత్సరానికి మూడుసార్లు నట్టల నివారణ మందులు వేసేవారు.కానీ గత రెండు సంవత్సరాలుగా ఇవి ఇవ్వకపోవడంతో గొర్రెల ఎదుగుదల ఆగిపోయిందని,ఆరోగ్య సమస్యలు పెరిగాయని వారు పేర్కొన్నారు.చిటిక,అమ్మతల్లి వంటి సీజనల్ వ్యాధులకు పశువుల దవాఖానాల్లో మందులు అందుబాటులో లేకపోవడంతో గొర్రెల కాపరులు ప్రైవేట్ మెడికల్ షాప్‌లకు వేల రూపాయలు ఖర్చు చేసి మందులు కొనాల్సి వస్తోందని,వాటిలో నాణ్యత కూడా లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పశువుల దవాఖానాల్లో నాణ్యమైన మందులు ఉచితంగా అందించాలన్నారు.అలాగే యాక్సిడెంట్లు లేదా తీవ్రమైన వ్యాధుల వల్ల గొర్రెలు చనిపోతే బీమా సౌకర్యం కల్పించాలి,గ్రామాల సొసైటీలకు ఒకేసారి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి,ఎం.ఎల్.ఎం లోన్లకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వెంటనే లోన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ,ఉపాధ్యక్షులు జల్లి నరసింహ,ప్రధాన కార్యదర్శి సోము రమేష్ యాదవ,హక్కుల విద్యావంతుల జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్,బోనగిరి మాజీ అధ్యక్షులు ఊదరి నరసింహ,పాక జమ్మయ్య,పాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

**- ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు**

హుజూర్ నగర్ జులై 29 నిజం చెపుతాం న్యూస్ తమ గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు హుజూర్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందగోరువారు జూలై 31 కళాశాల ఆవరణంలో జరిగే ఎంపిక ప్రక్రియకు సంబంధిత ధృవపత్రాలు తీసుకొని రావాలని అన్నారు. ఎంపీసీ, బైపీసీ ఫస్టియర్‌లో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి భోజన వసతి, ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన అధ్యాపకులతో బోధన తమ ప్రత్యేకత అని వివరించారు. ఇప్పటికే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలైన ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ లలో ప్రతిభ కనబరుస్తున్న విషయం గుర్తు చేశారుస్పాట్ అడ్మిషన్ తేది : జూలై 31సమయం : ఉదయం 10 గంలకుఎంపిక ప్రక్రియ పదో తరగతి మార్కులు మరియు కుల ధృవీకరణ పత్రం ఆధారంగాకావాల్సిన ధృవపత్రాలు పదో తరగతి మార్కుల మెమో కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని ప్రిన్సిపాల్ అన్నారు

# బూరుగడ్డ లో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకం



హుజూర్నగర్ మండలం జులై 29 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలంలోని బురుగడ్డ గ్రామములో ఈరోజు మంగళవారం. 9 గంటల 30 నిమిషాలు కు ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములులో క్షేత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఘనంగా పంచామృత అభిషేకము108 తమలపాకులు చే ఆకు పూజ గంధం సింధూరం పానకం వడపప్పు పండ్లు నారికేలము పులిహోర వడమాల ప్రసాదం నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు గింజల నరేందర్ రెడ్డి వాసంతి దంపతులు గార్లపాటి భరత్ చంద్ర కుటుకూరి భవన్ చంద్ర మంచి కంటి కృష్ణ చైతన్య వీణ దంపతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని ధర్మకర్తలు గంధం అంజయ్య తిపిరిశెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబెల్లి హనుమంతరావు మేరగా కవిత మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు మడం బై హరీష్ కుమార్ చార్యులు శ్రీనివాసచార్యులు ఆలయ సిబ్బంది ప్రజలు భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగినది

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కేశంపేట జూలై 29 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోనికొండారెడ్డిపల్లి గ్రామంలో పెరపోళ్ల హనుమంతు మరణించడం జరిగింది, విషయం తెలుసుకుని బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారువారి కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంతక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినఈ కార్యక్రమంలో పాల్గొన్న జగన్మోహన్ రెడ్డి ,చంద్రయ్య గౌడ్ , ఏర్పుల లింగం ,రెడ్డమోని లక్ష్మణ్ ,ఉదయ్ గౌడ్ , దశరథ్ , సందీప్ , తక్రుభ్ , ఉరడి శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు

# సెయింట్ తెరాస స్కూల్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్







సోమాజిగూడ, జూలై 29(నిజం చెప్తాం): సెయింట్ తెరాస స్కూల్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో చక్రధర్ యాదవ్ మాట్లాడుతూ 1968 నుండి 2025 మధ్య కాలంలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసే విధంగా 3వ గ్రాండ్ అలుమ్ని వేడుక డిసెంబర్ 13న ఏర్పాటు చేస్తున్నందున పూర్వ విద్యార్థులు అందరూ క్యు ఆర్ కోడ్ ద్వారా కానీ వెబ్ సైట్ %ంర్ష్ట్రవతీవఝుశ్రీబఎఅఱ.శీతీస్త్ర%. ద్వారా కానీ సెప్టెంబర్ 30 లోపు మీ వివరాలు ఇచ్చి సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం గణాంగా చెయ్యదలిచమని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. చక్రధర్ యాదవ్ అద్యక్షులు, కె. ధన శేఖర్ రెడ్డి కార్యదర్శి, సీ. శ్రీనివాస్ కుమార్ కోశాధికారి, ఉపాధ్యక్షులు: కె. సదా శివ యాదవ్, కె చక్రపాణి, ఎస్. భాస్కర్ రాజు, వివి. రాధికా, యం. విజయలక్ష్మి, వి. ఆనంద్ రాజ్, జాయింట్ సెక్రటరీలు: ఆర్. శ్రీనివాస్ రెడ్డి, రఫత్ సుల్తానా, లీజీ, యన్. స్వప్నశ్రీ, జి. శ్రీనివాస్, ఎస్.త్రిమూర్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం..

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**



షాద్ నగర్ జూలై 29 (నిజం చెపుతాం )బీ పట్టణంలోని అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, ఇసునాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, బోయ కుర్మయ్య, శ్రీనివాస్ చారి, సుధాకర్ అప్ప తదితరులు పాల్గొని,నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. 11 కోట్ల సభ్యత్వం కలిగిన పార్టీ లో షాద్ నగర్ పట్టణం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ ఒక్కరూ గర్వ పడాల్సిన అంశం అని అన్నారు. మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ లక్ష్యం తో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారు అని అన్నారు. ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారని, అదేవిదంగా కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం ,%చీ=జ% లాంటి చెట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు.ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు . అదేవిదంగా పదేళ్లుగా రాష్ట్రం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని, ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని, ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు.సంస్థా గతముగా బీజేపీ ని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు తాయారు కావాలని అన్నారు.ఈ సందర్భంగాపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూదేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండగట్టాలని అన్నారునూతనంగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, అంకిత భావంతో ముందుకు సాగాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సభ్యులు గజ్జల ప్రవీణ్, జే నర్సింహా, గట్టొజు విజయ్,రమేష్ రామకృష్ణ,అనిల్ గౌడ్, అనిత మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...ం

# వామ్మో వామ్మో ఇచ్చోడ బస్టాండ్



ఇచ్చోడ జులై 29,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రస్తుతం బురద స్టేషన్ గా మారిపోయిందని స్థానికులను ఎదువ చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి స్టేషన్ పరిసరాలలో నీరు నిలిచిపోయి, బురద, మురుగు సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. రోజు ఈ బస్ స్టేషన్ మీదుగా పలు ఆర్టీసీ బస్సులు వెళ్లి, శాఖకు రూపాయలు లక్షలు ఆదాయం తెస్తున్నాయి. అయినా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే బస్టాండ్ ను బాగు చేయాలని అధికారులకు మరియు ప్రజాప్రతినిధులను ప్రజలు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఇచ్చోడ జులై 29,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్లు కైలాస్, సుభాష్ మంగళవారం అన్నారు. ఎస్సీ కాలంలోని డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశు భ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. అనంతరం దోమల వ్యాప్తిని నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇండ్ల వద్ద పనికిరాని వస్తువులు, మురుగు నీరు నిల్వలు ఉంచరాదన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పద్మ, సుధారాణి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్



ఇచ్చోడ జులై 29,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల లోని సిరిచల్మా లో గల ప్రాఖ్యత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మంగళవారం రోజు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను గురించి అర్చకులు ఎమ్మెల్యే అనిల్ యాదవ్ కు వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో పేదలకు కడుపునిండా అన్నం:

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 29 (నిజం చెపుతాం)ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం లక్ష్మణచందా మండల కేంద్రంలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల వల్ల పేదలు గౌరవప్రదంగా బతికేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అన్ని పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికమని, ఈ నూతన రేషన్ కార్డులతో ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తదితర పథకాలకు అర్హత లభిస్తుందన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని చెప్పారు. లక్ష్మణచందా మండలానికి సంబంధించి 613 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 1517 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్పులు జరిగినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న వెంట వెంటనే అధికారులు దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. రేషన్ డీలర్లంతా నెల నెల ప్రజలకు సమయానికి బియ్యాన్ని అందివ్వాలి అన్నారు. రేషన్ కార్డులతోనే ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, రేషన్ కార్డుల లబ్ధిదారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువులను స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 29 (నిజం చెపుతాం) ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు. గడువు ముగిసిన పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని తెలిపారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- విద్య రంగ ఉపాధ్యాయు సమస్యల పై ఆగస్టు 1 వ తేదీన తలపెట్టిన ధర్నా ని విజయవంతం చెయ్యాలి**

**- టియస్ యూ టి ఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ పిలుపు**




తలమడుగు జులై 29 ( నిజం చెపుతాం ప్రతినిధి ): విద్యా రంగం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కొరకు కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 1న తేదీన నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని టియస్ యూటిఫ్ జిల్లా కోశాధికారి కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ మెరకు సోమవారం తలమడుగు మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వెంకట్రావు చేతులమీదురుగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా టియస్ యూటిఫ్ జిల్లా కోశాధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ప్రాథమిక పాఠశాలలో బలోపేతం కోసం ప్రతి పాఠశాలలో ఇద్దరు టీచర్లు ఉ ండేవిధంగా 40 మంది పిల్లలు ఉన్న పాఠశాలలో ఐదుగురు ఉ పాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదే విధంగా సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న డిఏలు ఇవ్వాలని పిఆర్సి నివేదికను బహిర్గత పరచి సంఘాలతో చర్చలు జరిపి పిఆర్సి ప్రకటించాలని వారు తెలిపారు అలాగే కలెక్టరేట్ వద్ద ఆగస్టు 1వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమనీకి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.శంకర్ మండల బాధ్యులు రమేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలవుతాయి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 29 నిజం చెపుతాంప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ లో డాక్టర్సి నారాయణ రెడ్డి 94వ జయంతి వేడుకలు

**- తెలంగాణ సినిమా వేదిక ( టి సి వి )**

**- జై తెలంగాణ ఫిలిం జేపిసీఆధ్వర్యంలో వేడుకలు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 29 (నిజం చెబుతాం)టి సి బి రాష్ట్ర అధ్యక్షులు లారా అధ్యక్షతన జ్ఞానపీఠ అవార్డు రహిత సినీ గేయ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి సభను ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో ఫిలింనగర్లో మంగళవారం తెలంగాణ సినిమా వేదిక జై తెలంగాణ ఫిలిం జేపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ సినీ నిర్మాతలు టి అంజయ్య జైహింద్ గౌడ్ లు టి సి వి గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి టీయూజేఏసీ సలహాదారుడు రంగారెడ్డి మౌనశ్రీ రచయిత సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి టిసివి రాష్ట్ర కార్యదర్శి మోహన్ బైరాగి సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్ నటులు మాణిక్ వైభవ్ నరసింహారెడ్డి సురేష్ రెడ్డి యువనిర్మాత పంజల శ్రవణ్ కుమార్ గౌడ్ తుల్జారెడ్డి డాక్టర్ ఇస్లాముద్దీన్ బాలు తదితరులు వక్తలుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి తెలుగు సాహిత్యం ఎన్నో పుష్కర అవార్డులు పొద్దున ఏకైక వ్యక్తి డాక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు ఎన్నో పాటలు కవితలు రాశారు విశ్వంభర కవిత్వానికి జ్ఞానపీఠ అవార్డు పద్మ విభూషణ్ అవార్డు కళా ప్రపూర్ణ ఎన్నో సాహిత్య అకాడమీ అవార్డులు తనకు వచ్చాయన్నారు సినిమా రంగంలో గులేబకావళి సినిమా నుండి ప్రారంభమైన ఆయన ప్రస్థానము 3000 పాటల వరకు రాశారని తన ప్రతిభ కృషిని పాలకులు గుర్తించాలని ఆయన జ్ఞాన మందిరాన్ని, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు ఆంధ్ర తెలంగాణ సినిమా విభజన కూడా జరగాలని వారు డిమాండ్ చేశారు,ఈ జయంతి సభలో చంద్రన్న ప్రసాదు వెంకట్ స్వామి సుచరిత సుజి సినిమా కవులు కళాకారులు పాల్గొన్నారు డాక్టర్ సి నారాయణ రెడ్డి అవార్డు గ్రహీత రాజ్య సభ సభ్యులు గా ఎన్నో సేవలు అందించారు. పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేపీసీ కన్వీనర్ మాట్లాడుతూ సి నారాయణ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం హనుమాజి పేట గ్రామం రైతు కుటుంబంలో జన్మించారు, వారు 13వ ఏట నుండి పద్యాలు చెప్పడం ప్రారంభించారు వారి తండ్రి వ్యవసాయం చేసేవారు సి నారాయణ రెడ్డి ని కూడా తండ్రి వ్యవసాయం చేయమన్నారు ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న జై తెలంగాణ ఫిలిం జేపీసీ సినీ కళాకారులు 24 క్రాఫ్ట్. తీగల రామన్న గౌడ్ నటుడు సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర కార్యదర్శి, నితీష్ బాబు నటుడు.రామ్ రెడ్డి, మాధవ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కడెం పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**- నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి**

**- గంజాయి నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశం**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 29 (నిజం చెపుతా%శీ%)ఈరోజు ఆకస్మికంగా కడెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా: జి. జానకి షర్మిల ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసుల గురించి ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందిని ఎవరెవరూ ఏయే విధులు నిర్వహిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని అన్నారు.నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గంజాయి వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.ఎడ తెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, పక్కనే కడెం ప్రాజెక్టు ఉన్నందున వరదలు సంభవించే ప్రాంతాల్లో సిబ్బంది చాలా అలర్ట్ గా ఉండాలని, ఏవైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే అధికారులు,సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారుఅనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉ ండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. అనంతరం ఎస్ఐ సాయి కిరణ్ ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అడవులతో అనుబంధం .. నాగోబా ఆశీర్వాదం

ఇచ్చోడ జులై 29,(నిజం చెపుతాం న్యూస్) అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేశ్లాపూరిలోని నాగోబా దేవతను ప్రజలకు అడవులతో బంధం విడదీయనిది. ప్రకృతితో పాటు వాన్యప్రాణులను పూజించే ఆచారాలు ఇక్కడ కనిపిస్థాయి. ఆదివాసీల ఆరద్యదైవం నాగోబా (సర్పదేవత) ఉదయం నుంచి అడవులు, పొలాలతో ప్రజల పనులు కొనసాగుతుంటాయి.సర్పలతో అని జరగకూడదని, అందరూ బాగుండాలని కేస్లాపూర్ లో వెలిసిన నాగోబాను పూజిస్తారు. నాగోబా ఇక్కడికి వచ్చిన పాలు తాగడానికి విశ్వాసం ఉందని నాగుల పంచమికి చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు తరలివచ్చి నాగుల పంచమి విజయవంతం చేశారు.



# బీసీ బాలికలగురుకులనుసందర్శిం అదనపు కలెక్టర్

హుజూర్ నగర్ జులై 29 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ మంగళవారం రోజున శ్రీయుత ప్రత్యేక అధికారి %ు% అదనపు జిల్లా కలెక్టర్ స్థానిక బిసి బాలికల వసతి గృహమును పరిశీలించి వన మహోత్సవం కార్యక్రమములో పాల్గొనీ మొక్కను నాటడం జరిగినది మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు నూతన ఇంకుడు గుంత నిర్మాణం, వర్మీ కంపోస్ట్ తయారు చేయుటకు నిర్మించిన గుంతను పరిశీలించి ప్రారంభించుట జరిగినది ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమీషనర్ కె శ్రీనివాస్ రెడ్డి శ్రీలత బిసిహాస్టల్ వార్డెన్ జయప్రద బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశోక్, శానిటరీ ఇన్స్ పెక్టర్ డి.వినోద్



ఎంఏఈపురపాలక సంఘ సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు లో విలువైన పుస్తకాల పంపిణీ

పాలక వీడు జూలై 29 నిజం చెపుతాం న్యూస్ లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు ప్రాంగణంలో రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కొప్పుల రంగారెడ్డి గారి మనవరాలు గవిన్.ఐరా పుట్టినరోజు సందర్భంగా సుమారు రూ.3000 విలువగల లిఎన్ఎంఎంఎస్ ఎంట్రెన్స్ పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు విద్యార్థులకు సేవలు చేయడంలో ముందుంటుందని శ్రీ పుస్తకాలను సరైన రీతిలో వినియోగించుకొని ఈ పరీక్షలలో విజయం సాధించాలని కోరారు ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ మీ సేవలు ఈ విధంగానే కొనసాగాలని కోరారు .ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లయన్ సరి కొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సైదులు, ఉపేందర్, స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసాను అందించాలి

**- వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు డిమాండ్**



గరిడేపల్లి జులై 29(నిజం చెపుతాం)ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 10000 రూపాయల ఆత్మీయ భరోసాను అందిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేర్చడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ ముఖ్యంగా ఎలాంటి జీవనాధారం లేని వ్యవసాయ కార్మికులకు తక్షణమే ఆత్మీయ భరోసా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అత్యంత నిరుపేదలైన కేవలం రెక్కాడితే గాని డొక్కాడని దారిద్య రేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపాలిటీలోనూ అలాగే కార్పొరేషన్లలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ స్లం ఏరియాలో జీవనం కొనసాగిస్తున్న అందరికీ జాబ్ కార్డులు ఇచ్చి ఆత్మీయ భరోసా అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలో నిర్మించి అందులో నిరుపేదలైన వ్యవసాయ కార్మికుల పిల్లలకు నిర్బంధ ఉచిత విద్య అందించాలని వారికి పౌష్టికాహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయండి

చర్ల జూలై 29 (నిజం చెపుతాం) ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ ఆగస్టు నెల 9తేదీన మండలంలోని సుబ్బంపేట గ్రామంలో పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ రాజు వర్మ ఎస్సైలు నర్సిరెడ్డి. కేశవ్ లకు కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు మండల అధికారులు ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా సోదరులు హాజరు కావాలని విగ్రహావిష్కరణ కమిటీ కోరింది.



# నేలకొండపల్లి సొసైటీ మరియు ఎరువుల దుకాణాల తనిఖీ

పాలేరు జులై 29 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. పి.సంతోష్ మరియు మండల వ్యవసాయ అధికారి రాధా తో కలిసి నెలకొండపల్లి సొసైటీ మరియు ఎరువులు దుకాణంలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. వారు సొసైటీలలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకములు, ఇన్ వాయిసు లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్టాక్ బోర్డు తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, అన్ని కంపెనీలకు సంబంధించిన ఓ ఫార్మా లను ఇంక్లూడ్ చేసుకోవాలని, మరియు రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలని, అలాగే ప్రవేట్ డీలర్ల ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని, అధిక ధరలకు అమ్మకూడదని, అలా చేస్తున్న ఎడల వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ.పి. సంతోష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, దుకాణాల ఓనర్లు, సొసైటీ సిబ్బంది, మరియు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహం అంటే ప్రాణం....

**- చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం**

పాలేరు, జూలై 29 ( నిజం చెపుతాం న్యూస్ )స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు.కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరుపేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసుకొని మరి ఇంటికి రావడమే కాదు ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడం తో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని



ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# నిర్మాణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

పాలేరు, జూలై 29 ( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్ర, రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి, తుంబూరి దయాకర్ రెడ్డి , మంగళవారం నేలకొండపల్లిలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, స్థానిక మండల నాయకులతో కలిసి పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వ%శీ% నుండి వచ్చే పథకాలు, అందుతున్నాయా, ఇందిరమ్మ ఇల్లుకి , ఇసుక, నగదు, సకాలంలో, పంపిణీ జరుగుతున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో పేద, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు లబ్ధిదారులు, రాష్ట్ర ప్రభుత్వానికి, మరియు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియ పరుస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో, కాంగ్రెస్ పార్టీ , ప్రవేశపెట్టిన ,పథకాలు, వలన, కాంగ్రెస్ పార్టీ నాయకులును,అఖండ మెజార్టీతో



గెలిపిస్తారని వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, గుండా బ్రహ్మం, మోర మల్లయ్య, చిట్టెం శెట్టి వెంకటేష్, కైలాస్ వెంకటేష్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారూ

# పాలేరు నియోజకవర్గంలో ఏం జరుగుతుంది

**- నష్టపోతున్నది బడుగు బలహీన వర్గాలకు చెందిన గిరిజన లంబాడా బిడ్డలేనా**
**- హాస్టల్ వసతులు బాగా లేవు అని మేము ముందే చెప్పినా ప్రిన్సిపాల్ పట్టించుకోలేదు**
**- ఈనాడు విద్యార్థి బలి అయిపోయింది**

పాలేరు, జూలై 29 ( నిజం చెపుతాం న్యూస్)ఇది ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికల హాస్టల్ లో గత కొన్ని రోజుల క్రితమే హాస్టల్లోపల బాలికలు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులకు సమాచారం తెలియగానే, బాలికల తోటి వారి పేరెంట్స్ తో మాట్లాడించండి వాళ్లు సమస్యల్లో ఉన్నరని, మరియు విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు ని పేరెంట్స్ అడిగినా, హాస్టల్ గేటు ముందు వారిని ఆపి తల్లిదండ్రులను పిల్లలతో మాట్లాడనీయకుండా ఆయన మమ్మల్ని అడ్డుకుంటున్నారని, మమ్మల్ని పిల్లలతో మాట్లాడినీయలే హాస్టల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరి వలన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు వారి బాధను వ్యక్తపరిచినారు. కోతుల బెడదతోటి గతంలో ఇద్దరు విద్యార్థులకు కాలు ఫ్యాక్చర్ అవడం జరిగింది. ఇప్పటివరకు కోతుల బెడద నుండి కాపాడాలని



ఆలోచన కూడా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కి లేదు.పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం బాగా లేకపోయినా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి అలాంటి ఏమి ఇవ్వకుండా అదంతా మేజర్ ప్రాబ్లం అయ్యేదాకా చూస్తూ ప్రాణాలు మీదికి తేస్తున్న వైనం. ప్రిన్సిపల్ చేస్తున్నటువంటి నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం బలి అయింది.అలాంటి ప్రిన్సిపాల్ పైన తెలంగాణ ప్రభుత్వం సంబంధిత పై అధికారులు తక్షణమే చర్య తీసుకోవాల్సిందిగా పిల్లలు తల్లిదండ్రులు, ప్రజలు తదితరులుకోరుతున్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**- సిపిఐఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి వినతి పత్రం**

భద్రాచలంజులై 29 (నిజం చెపుతా%శీ%న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వర్షాలు పడుతున్న నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా అపరిశుభ్రత ఉన్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికారులు వెంటనే స్పందించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఐఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కాలువ తీరిక సుమారు ఆరు నెలలు అవుతుందని కాలనీ మొత్తం ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలు అరణ్యాన్ని తలపించే విధంగా పెరిగిపోయాయని అన్నారు. కాలనీవ్యాప్తంగా ఇంటికో మనిషి జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త కాలనీలో వెంటనే పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో జ్వర పీడితులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాశుద్ధ్య సమస్యలపై ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి ఉన్న



నేపథ్యంలో వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించామని సుమారు 600 కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొనగా ప్రతి ఒక్కరు కూడా పారిశుద్ధ్య పనుల పైనే ఆవేదన వ్యక్తం చేశారని దీన్ని అధికారులు గుర్తించి వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ లంబురవణ అరవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

**- విద్యాలయాల సమయానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.**
**- బడి బస్సులను పునఃప్రారంభించాలి పి.డి.ఎస్ యు**

భద్రాచలం జులై 29 (నిజం చెపుతా%శీ%న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, విద్యాలయాలసమయానుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలలు అదేవిధంగా పలు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉన్నాయి. ఇంటి వద్ద పరిస్థితితుల రిత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాలనుండి విద్యాసంస్థలకుహాజరవుతున్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదేవిధంగా



పలు మండల కేంద్రాలలో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి. కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సును ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అతికొద్ది బస్సులు మాత్రమే విద్యాలయాల వద్ద ఎప్పుడో ఒకసారి ఆపుతున్నారు. కేవలం కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉన్నది. ఈ సందర్భంలోనే గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయానుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్ కె.నిఖిల్ వి. నవదీష్.సన్నీ. యశ్వంత్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామీలో వచ్చిన దరఖాదారులకు పట్టా పాస్ పుస్తకాలు వెంటనే అందించాలి

**- న్యూడెమోక్రసీ నేత గొర్రెపాటి రమేష్**

తిరుమలాయపాలెం జులై 29 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూముల క్రమబద్ధీకరణ పేరుతో సాదాబైనామీలో లక్షల దరఖాస్తులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను గత ప్రభుత్వం పరిశీలన చేయటం లో ఫెయిల్ అయింది నేడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరు మార్చి భూభారతి పేరుతో భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారు తప్ప దరఖాస్తుదారుల ను పరిశీలించడం లేదు అని వారు అన్నారు.అనేక వందల కొలది మండలంలో సదాబినామిలో



దరఖాస్తులు చేసుకొని రైతాంగం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఎప్పుడు క్రమబద్ధీకరణ జరుగుతుందో తెలియని ఆందోళనలో రైతులు ఉన్నారని తక్షణమే ఆ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందించాలని వారు అన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్త వహించాలి

**- బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ**
**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్**

బోనకల్ జులై 29 నిజం చెపుతా%శీ% మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డాక్టర్ బి, కళావతి బాయి, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి సందర్శించారు. ఓ పి లో వస్తున్న జ్వరం కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారుఫార్మసీ రూం, డిస్పెన్సరీ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా మందుల కొరత లేకుండా సకాలం లో ఇండెంట్ చేసుకోమని తెలిపారు. బోనకల్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో గ్రామ సభ లో పాల్గొని, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రై డే లో భాగం గా దోమలకు బ్రీడింగ్ సోర్స్ గా ఉన్నటువంటి యన్ యస్ పి, కెనాల్ ను విసిట్ చేశారు. గ్రామ పంచాయితీ వారికి కెనాల్ లో ఉన్న



వ్యర్థాలను తీయించు లాగున చర్యలు తీసుకోవాలని కోరారు. నీరు నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. కెనాల్ నందు ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఆమె వెంట డాక్టర్ స్రవంతి, సూపర్వైజర్ దానయ్య, మాజీ సర్పంచ్ సైదా నాయక్ ,మాజీ ఎంపీటీసీ రమేష్, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, మాజీ సర్పంచ్ చావా వెంకటేశ్వరరావు పిహెచ్సి సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఆటో స్టాండ్ జోలికొస్తే సహించేది లేదు...

**- ఆటో యూనియన్ జే.ఏ.సీ.**

భద్రాచలం జిల్లా 29 (నిజం చెపుతాంన్యూస్)భద్రాద్రికొత్తగూడెం జిల్లా:భద్రాచలం నందు పాత మార్కెట్ ఆటో యూనియన్ స్టాండ్ ప్రక్కన ఉన్న సులభ కాంప్లెక్స్ సెప్టిక్ ట్యాంక్ మీద షెడ్లు వేసి ప్లేస్ లో కబ్జా చేస్తున్నారు గత 30 సంవత్సరాలుగా ఉన్న ఆటో స్టాండ్ ను ప్రయాణికులకు కానీ ఆటో స్టాండ్ వరకు కానీ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి సులబ్ కాంప్లెక్స్ ప్రక్కన తిను బండారాలు అమ్మి ప్రజలకు హాని కలిగే విధంగా వ్యవహరిస్తున్నారు.దీనిని ఉద్దేశించి ఏ ఎల్ వై ఎఫ్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.సాధనపల్లి సతీష్. మరియు సి.పి.ఐ.ఎం.ఎల్.మాస్ లైన్,శివ ప్రశాంత్,మరియు మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పూణే%శీ%ప్రదీప్,మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,చేట్టి రాజారత్నం,మరియు భద్రాచలం



ఆటోయూనియన్,జే.ఏ.సీ.ప్రెసిడెంట్ శంకర్, వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ కేంద్ర కమిటీ సభ్యుడుగా ఎన్నిక

**- కొమరం లక్ష్మణరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీమణుగూరు, జూలై 29 అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ కేంద్ర కమిటీలో తెలంగాణా రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణ గూరు ప్రాంతానికి చెందిన కొమరం లక్ష్మన్ రావును ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా కమిటీ ఎన్నిక చేసింది. ఈమేరకు సోమవారం పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు శంకర్ బొబట్ కొమరం లక్ష్మన్ రావు నియమకాన్ని ధృవీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అతే కాకుండా జాతీయ జాయింట్ సెక్రటరీ ఎం సింహాచలం, జోనల్ ప్రెసిడెంట్ మేసోరామ్ నాగూరావుకు ఈ విషయాన్ని లేఖల ద్వారా తెలియ పరిచనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొమరం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి కేంద్ర కమిటీ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడుగా తీసుకున్నందులకు కేంద్ర కమిటీ అధ్యక్ష కార్యకదర్శులకు. ఉపాధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఆదివాసీ అభ్యన్నతి కొసం తన సేవలను ఉ పయోగిస్తానని తెలిపారు. కొమరం లక్ష్మన్రావుకు కేంద్ర కమిటీ బాధ్యతలు అప్పగించినందుకు మణుగూరు మండల ఆదివాసీ సంఘ నాయకులు తుడుందెబ్బ నాయకులు హార్షం వ్యక్తం చేశారు.

# తక్షణమే ఇసుక లారీలను నిలిపివేయాలి

**- పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో**

భద్రాచలం జూలై 29(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం తురుబాక వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం నుంచి భద్రాచలం మీదుగా వెళ్లే ఇసుక లారీల తోలకాలను వెంటనే నిలుపుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం తూరుబాక బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రోడ్లు మరమ్మత్తులు తక్షణమే చేయించాలని రోడ్లు అంత గుంతల మాయంగా మారి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అనేకసార్లు రోడ్లు మరమ్మతులు చేయించాలని విన్నవించిన నేటి వరకు శాశ్వత పరిష్కార మార్గం చూప లేదని,ప్రభుత్వ అధికారులు పరిశీలించడానికిపరిమితమవుతున్నారుతప్ప పనులు అవడం లేదని ఇసుక లారీల నిలిపివేయాలని డిమాండ్ చేశారు,ఈ ఇసుక లారీల వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎమర్జెన్సీ 108లు కూడా ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి ఇసుక లారీని వలన



ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచిలి వంశీకృష్ణ. మర్మం. చంద్రయ్య సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి వర్గ సభ్యులు స్థానిక మాజీ ఉప సర్పంచ్ బొల్లి సత్యనారాయణ. కొమరం చంటి. సోషల్ మీడియా మండల కన్వీనర్ కుమ్మరి కుంట్ల సాంబశివరావు శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, ఎర్రం మల్లారెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ముర్రం వెంకటేశ్వర్లు, వేల్పుల సింగయ్య, కాకా కామయ్య, పుట్టి భాస్కరరావు, గుమ్మడి సీతారాములు, దాసరి రమేష్, గుమ్మడి నాగరాజు, కోట సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలతో కాలనీలో అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**- స్తంభాల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన క్లస్టర్ ఇంచార్జి పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వరరావు.**

బోనకల్ జూలై 29 నిజం చెపుతాం రావినూతల ఎస్సీ కాలనీలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారులు ఉపక్రమించారు.ఇటీవల జరిగిన క్లస్టర్ ఇంచార్జ్ మీటింగ్లో డిప్యూటీ సీఎం భట్టి దృష్టికి, క్లస్టర్ ఇంచార్జీలు సమస్యను తీసుకువెళ్ళగా, విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు ఇచ్చారులి ఆదేశాలలో భాగంగా మంగళవారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయడం జరిగింది విద్యుత్ శాఖ అధికారులు డిఈ , బోనకల్ ఏఈ మనోహర్ ,మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ




డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు శ్రీను,జాని, యువజన కాంగ్రెస్ నాయకులు నాని, ప్రజలు, దగ్గర ఉంది పనులను పరిశీలించారు.

# పాల వ్యాపారం అన్నాడు డబ్బులతో ఉడయించారు

**- స్నేహం పేరుతో కుచ్చుటోపి**
**- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తన మిత్రుడు**
**- 20 మంది నుండి రూ.32 లక్షలు అప్పుగా తీసుకొని పరారైన చిన్న పవర్ అభిషేక్**
**- వివరాలు వెలిగించిన సర్కులర్ ఇన్స్పెక్టర్ బండారి రాజు**



ఇచ్చోడ జులై 29,(నిజం చెపుతాం న్యూస్) టీ వ్యాపారం అన్నాడు.. పాల వ్యాపారం అన్నాడు.. ఫైనాన్స్ దందా అంటూ ఇచ్చోడ మండల కేంద్రంలో అందర్నీ మంచిగా చేసుకున్నాడు. తనకు అవసరం ఉ ందని డబ్బు అప్పు తీసుకున్నాడు. తీరా అప్పు చెల్లించకుండానే పారిపోయాడు. పిచ్చోడు సర్కులర్ ఇన్స్పెక్టర్ బండారు రాజు తెలిపిన వివరాల ప్రకారం. చిన్న పవర్ అభిషేక్ అనే యువకుడు గత కొన్ని సంవత్సరాల క్రితం ఇచ్చోడ మండల కేంద్రానికి బతుకు దెరువు కోసం. అక్రమ కార్యక్రమాలు అంటూ అందరిని మంచిగా చేసుకున్నాడు. వాళ్ల వ్యాపారం చేస్తున్నాను అంటూ వద్ద రూపాయలు నాలుగు లక్షల 50 వేలు అప్పు తీసుకున్నాడు. వినయంగా నటిస్తూ మరి కొంతమంది వద్ద దాదాపు రూపాయలు 32 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించకుండానే పారిపోవడంతో తన మిత్రుడైన అక్క నా పెళ్లి శివకుమార్ చిన్న పవర్ అభిషేక్ పై ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీనితో అభిషేక్ పై కేసు నమోదు చేసి గాలింపు చేపడుతున్నట్లు సిఐ బండారి రాజు తెలిపారు ఇంకా ఎవరి వద్దనైనా డబ్బులు తీసుకుని ఉంటే బాధితులు వచ్చి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సిఐ పేర్కొన్నారు.

# సింగరేణి ట్రాన్సిట్ హౌస్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలి





**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన**
**- వెల్ఫేర్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ట్రాన్సిట్ హౌస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేతనం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం నాడు కాంట్రాక్ట్ కార్మికులు ట్రాన్సిట్ హౌస్ వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం పర్సనల్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ జివి కిరణ్ కుమార్ కి ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉ పాధ్యక్షులు కె డబ్ల్యు కృష్ణఫర్ లు మాట్లాడుతూ సింగరేణి ట్రాన్సిట్ హౌస్ మరమ్మత్తుల పేరుతోటి తాత్కాలికంగా మూసివేశారని దీనివల్ల అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెల రోజుల నుండి ప్రత్యామ్నాయంగా ఎటువంటి ఉపాధి కల్పించకపోవడం వల్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ చెల్లించాల్సిన జూన్ నెల వేతనం ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సింగరేణి పర్సనల్ విభాగం వెల్ఫేర్ అధికారులు, సివిల్ అధికారులు చర్యలు తీసుకొని ట్రాన్సిట్ హౌస్ ను ఓపెన్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల కు ఉపాధి కల్పించాలని, వేతనాలు చెల్లించేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, యూనియన్ నాయకులు అంజయ్య, శేఖర్, కొమరయ్య, వెంకటేష్, రామకృష్ణ, నాగరాజు, సంజీవ్, లక్ష్మి, పాథీలి,అనసూర్య, సావిత్రమ్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ఆపితే న్యాయపరమైన చర్యలు

**- తీసుకుంటామన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూలై 29 (నిజం చెపుతాం) రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని మంగళవారం వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసారు . ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు . ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు



కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్ .గోవింద్, ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి , తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గోదాదేవి సమేత రంగనాయకస్వామి దేవాలయలోని స్వామి వారి అశిస్సులు తీసుకున్నా ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 29 (నిజం చెపుతాం) మేడ్చల్ జిల్లా ఘటకేసర్ మండలం ఏదులాబాద్ లోని రంగనాథ స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా దేవాలయన్ని సందర్శించి గోదాదేవి రంగనాయక స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శనం చేసుకున్న మెడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,



# డివిజన్ అభివృద్ధి పనులకై జోనల్ కమిషనర్ కలిసిన కార్పొరేటర్ శాంతి శేఖర్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 29 (నిజం చెపుతాం)నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము వి ఎస్ టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు



మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. పైన తెలిపిన అన్ని అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది

# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**- నాగారం మండల బిజెపి కార్యదర్శి పేరాల చింటూ**

నాగారం జులై 29.నిజం చెపుతాం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర పార్టీ ఆదేశాలు పాటిస్తూ సమిష్టిగా కృషి చేసి మండలంలో అత్యధిక స్థానాలు గెలిపించుకుంటామని నాగారం మండల బిజెపి కార్యదర్శి పేరాల చింటూ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వైద్య, రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని, అత్యధిక ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుంటామని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షురాలు మరియు తుంగతుర్తి ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, అధ్యక్షులు కుంభం కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక



స్థానాలు గెలుస్తామని ఆయన తెలిపారు

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ



ఆత్మకూర్ (ఎం) జులై 29(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో కేవిచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీ హై స్కూల్,ప్రైమరీ స్కూల్స్, అన్ని అంగన్వాడీ సెంటర్ లలో విద్యార్థులకి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు కొప్పుల హరిదీప్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేవిచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు నాగయ్య, మంగ శ్రీను,యాట ప్రవీణ్, యాట మల్లికార్జున్,దండు నవీన్,ఉదేశ్,శశి,హరికృష్ణ, మత్యగిరి, మహేష్,రాఖీ,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసీ,మెజారిటీ ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటాం



వా

సంస్థాన్ నారాయణపురం,జులై29, (నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి డా. గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెంది,ప్రజలలో పూర్తిగా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఆ నెపాన్ని బీజేపీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు. బిజెపి పూర్తిగా బీసీల పక్షపాతి అని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఒక బీసీని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ అని,రాష్ట్రపతిని చేసే అవకాశం వచ్చిన రెండుసార్లు ఎస్సీ,ఎస్టీలను రాష్ట్రపతిగా చేసిన పార్టీ అని కేంద్ర క్యాబినెట్లో 65 శాతం ఎస్సీ,ఎస్టీ బీసీ,లను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇద్దరంటే ఇద్దరే బీసీలను మంత్రులుగా చేసిన బీసీ ద్రోహుల పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలోని కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నారాయణపురం మండలంలోని అత్యధిక ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుని ఎంపీపీని కైవసం చేసుకుంటామని జెడ్పిటిసిని కూడా గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి రమణ గోని శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చుబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసిరాష్ట్ర మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,భాస్కర నరసింహ మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ మర్రి లక్ష్మీనరసింహ,కోడూరు బీరప్ప,జర్పుల వినోద్ కుమార్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి,నందగిరి జగత్ కుమార్,ఆత్కూరి రాములు,సురపల్లి జవహర్,ఉష్కాగుల గిరిబాబు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,హాథీరాం నాయక్,సుర్వి లింగస్వామి గౌడ్,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,రాజేందర్ నాయక్,బాలు నాయక్,సుర్వి నరేష్ గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,శక్తి కేంద్రాల ప్రబారీలు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# బొడ్డుపల్లి సైదులుకు ఘన సన్మానం

**-కుమ్మరి కులానికి ఆణిముత్యం బొడ్డుపల్లి సైదులు**

**-జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



రామన్నపేట జూలై 29 (నిజం చెపుతాం)తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్ కమిటీ టీవైటిసిసి నుండి రామన్నపేట మండల పరిధికి చెందిన రామన్నపేట కుమ్మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులుకి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మంగళవారం ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్నందుకు అతన్ని అభినందిస్తూ... ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని ప్రోత్సహించారు. తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు డిసిఎం, బలరాం, తాడూరి సత్యనారాయణ, చిలువేరు తిరుమలేష్, చిట్టిమల్ల రవికుమార్ తదితరులు సన్మానించారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




వలిగొండ జూలై 29 (నిజం చెపుతాం) సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, కదిరేని స్వామి, కన్నెకంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లకు ఆహ్వానం

మహబూబాబాద్, జూలై.29, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యములో నడుపబడుచున్న వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్సియల్ పాఠశాలలు కళాశాలలకు కోడిగ్రుడ్లు (అగ్మార్క్ నియమాల ప్రకారం) సరఫరా చేయుటకు ఆసక్తి గల పౌల్ట్రీ ఫాం యజమానుల నుండి టెండర్లు కోరనైనది. మిగతా వివరాలకు %ఫ్ట్రజూ:్ఘ/వఅఎవత్‌.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ% నందు పొందగలరని, టెండర్ ప్రాసెసింగ్ఫీజు (రూ. 10,000/-( తిరిగి చెల్లించబడవు ) మరియు ఇ.ఎం.డి. (1% టెండర్ వాల్యూ పైన) (వివరాలకు టెండర్ షెడ్యూల్ నందు చూడగలరు), జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయము మహబూబాబాద్ గారి పేరు మీద డి.డి. చెల్లించగలరని టెండరును అంతర్జాలములో %ఫ్ట్రజూ:్ఘ/వఅఎవత్‌.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ% నందుమాత్రమే దాఖలు చేయవలెనని సంబంధిత పత్రాలు మరియు ఇ.ఎం.డి. లను నిర్ణీత గడువులోపు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి, మహబూబాబాద్ గారీ కార్యాలయములో సమర్పించవలెను. ఇ.ఎం.డి. మరియు ప్రాసెసింగ్ఫీజును చెల్లించని టెండర్లు మరియు నిర్ణీత సమయములో పత్రాలను సమర్పించని దరఖాస్తులను తిరస్కరించబడును. ఇతర వివరములకు 9390115539 నంబరుకు సంప్రదించగలరని జిల్లా కులాల అభివృద్ధి అధికారి నరసింహస్వామి.

# పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, జూలై.29, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ ) మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాద్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాద్యాయులు సిలబస్ ను షెడ్యుల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు అనంతరం ఇందిరానగర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

# నూతన వస్త్రాలు పండ్లు వితరణ దృశ్యం

**- హమాలి కార్మికులకు నూతన వస్త్రాలు వితరణ**




తొర్రూరు జులై 29(నిజం చెప్పుతాం)కేంద్రంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి వాసవి ప్రతిభా సంకల్ప కె సి జి ఎఫ్ వాసవియన్ బోడ సాయి సూర్యప్రకాష్ చీదర మహేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద ఉన్న లక్ష్మీ సాయి ఫర్టిలైజర్స్ ముందు వాసవి క్లబ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో వారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అరటి పండ్లు నూతన వస్త్రాలు కార్మికులకు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మరియు క్లబ్ సభ్యుడు శీతల మహేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని వారు ఇరువురు నూరు వసంతాలు జన్మదినాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను అని అన్నారు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ చత్రపతి శివాజీ యూత్ జోన్ చైర్మన్ దాస సాయి తేజ సభ్యులు సరేష్ వెంకన్న శ్రీనివాస్ వాసవి వనిత క్లబ్ పూరో ప్రధాన కార్యదర్శి చీదర నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడ పత్రికల ఆవిష్కరణ

**- గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 29(నిజం న్యూస్)అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడ పత్రికలను పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో బీసీ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. గోవా యూనివర్సిటీ దగ్గరలో ఉన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో జరిగే గోడ పత్రికలను నర్సంపేట పట్టణంలో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శులు చెన్నూరి రవి ముదిరాజ్, బొనగాని రవీందర్ నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబంధు, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్ సంకటి శ్రీనివాస్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య యాదవ్, గుంటుక రాజ్ కుమార్ తడిగొప్పుల ప్రవీణ్ కుమార్, కామిశెట్టి రమేష్, బోళ్ల రవీందర్, కందికొండ సురేష్ భవ్య లలిత, శ్రావ్య, జ్యోతి, అంకిత అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**- ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి**




తొర్రూరు జూలై29 (నిజం చెప్పుతాం)మంగళవారం తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ లు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని దైవాన్ని నమ్మిన వారిని ధర్మం కాపాడుతుందని ఈ సందర్భంగా అన్నారు. వారి తాతగారు అయినటువంటి అనుమాండ్ల మాధవ రెడ్డి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ట్రస్టు ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. వారి వెంటమాజీ పిఎసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, దేవరకొండ శ్రీనివాస్, జాటోతు బాలు నాయక్, చిట్టి మల్ల మహేష్,పెద్ది ప్రవీణ్ గౌడ్,బిజ్జల ప్రసాద్, చంటి, ఎన్ ఎస్ యూ ఐ వైస్ ప్రెసిడెంట్ అన్వేష్ గౌడ్,చర్లపాలెం గ్రామస్తులు ధర్మారపు నాగయ్య,మాజీ ఎంపీటీసీ కిరణ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు చిన్న వెంకయ్య,సాయిలు పాల్గొన్నారు.

# డేవిడ్ వార్నర్‌కు అదిరిపోయే గిఫ్ట్ పంపనున్న రాజమౌళి

ఆసీస్ క్రికెటర్ డేవిడ్ వార్నర్.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కు ఆడి, మనోళ్లకు బాగా దగ్గరయ్యాడు. అదే సమయంలో తెలుగు సినిమా పాటలు, డైలాగ్స్‌పై ఆయన చేసిన రీల్స్, వీడియోలతో కూడా బాగా ఆదరణ పొందాడు. ముఖ్యంగా 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు అప్పట్లో నెట్టింట వైరల్ అయ్యాయి. ఇప్పుడీ స్టార్ క్రికెటర్‌కు దర్శకుడు రాజమౌళి బాహుబలి కిరీటాన్ని గిఫ్ట్‌గా పంపనున్నారు. భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన 'బాహుబలి' పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ మరోసారి ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సీసీ రోడ్డుకి శంకుస్థాపన చేసిన చైర్మన్



జడ్చర్ల జులై 29, (నిజం చెపుతాం) మంగళవారం 25వ వార్డులో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు 25వ వార్డులో ఐదు లక్షల నిధులతో సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది, అలాగే వార్డ్ లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్ , కౌన్సిలర్ లత వార్డ్ ని పరిశీలంచి ఎక్కడ అయితే ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకొని, అట్టి పనులను త్వరలో పరిష్కరించి వార్డ్ ని అభివృద్ధి చేస్తాననని హామీ ఇవ్వడం జరిగింది, అలాగే వార్డ్ లో మరి కొన్ని నిధులు అవసరం ఉన్న మేరకు ఎమ్మెల్యే జన%శీ%పల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది!!!ఇట్టి కార్యక్రమం లో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గనడం జరిగింది....

# సిపిఎస్ రద్దుకై మహాధర్నాను విజయవంతం చేయండి

**- పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి**

గూడూరు ప్రతినిధి జులై 29 నిజం చెబుతాం నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం డాక్టరేట్ పొందిన డాక్టర్ వి గోపీనాథ్ కు జిల్లా శాఖచే ఘన సన్మానం గూడూరు మండలంలో పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గూడూరు మండల శాఖ అధ్యక్షులు సోన బోయిన రవిచంద్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తారీఖున పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను సిపిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని దానికి మద్దతుగా ఓపీఎస్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేసి ప్రభుత్వానికి ఒక సిపిఎస్ ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునివ్వడం జరిగింది.. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో ప్రధాన సమస్య అయినటువంటి పండిట్స్ పీఈటి ఉన్నతీకరణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నూతనంగఎన్నికైనటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్ల మూడీ శ్రీధర్ మాట్లాడుతూ కేజీబీవీ గతంలో 29 రోజుల సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తానని ఒప్పుకొని ఇంతవరకు చెల్లించలేదు ఈ వేతనాన్ని తక్షణమే మంజూరు చేయాలని, 317 బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గూడూరు మండలానికి మొదటి సారీ రావడంతో వారిని మండల శాఖచే సన్మానించిన తదుపరి ఇటీవల కాలంలో గౌరవ డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడు శ్రీ డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ కు గౌరవ డాక్టర్ వచ్చిన సందర్భంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తీగలవేణి,జెడ్పిహెచ్ఎస్ అయోధ్య పురం, జెడ్పిహెచ్ఎస్ పోనుగోడు, కేజీబీవీ బ్రాహ్మణపల్లి, ఏ హెచ్ ఎస్ గర్ల్స్ లోని పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఒక ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వ్యక్తి మన స్థానికుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా కావడం మన సమస్యలపై అనుదినం స్పందిస్తూ ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులైనటువంటి చింత బాలయ్య రాచ మల్ల లక్ష పతి బాల మురళి దర్ సీనియర్ నాయకులు పగడయ్య సార్, కమలాకర్ రెడ్డి, వేముల కృష్ణమూర్తి,నీలం రమేష్,







మనుగొండ రమేష్,ఊక లక్ష్మయ్య, డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్, ఆనంద్, కుమార్,నవీన్,పోనక విజయ్, మరియు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా..



రామగుండం జులై 29, (నిజం న్యూస్) డాక్టర్ పెంద్యాల రమేష్ ఎన్నికప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం హైదరాబాదులో జరిగింది.ఈ సమావేశంలో.. ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్వి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా పెద్దింటి రామకృష్ణ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా అంతర్గాము మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెంద్యాల రమేష్ ఎన్నిక కావడం జరిగింది.డాక్టర్ పెంద్యాల రమేష్ ప్రైవేట్ ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ తన చిన్ననాటి నుండి విప్లవద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.అది బొట్టు పెట్టుకునేది అది కాళ్ళకు రాసుకునేది కాదు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడుగా పనిచేస్తూ, యువజన ఉద్యమ నిర్మాణంలో పని చేస్తున్నాడు.ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువత యువజన సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు.ఎన్నిక పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ పెంద్యాల రమేష్ ఎన్నిక కావడం ఈ ప్రాంత యువజన ఉద్యమ నివానానికి మరింతగా దోహదపడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాం.

# కబ్జాదారుల కన్ను పడకుండా ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- ఓసి క్లబ్ గా చలామణి అవుతున్న ప్రభుత్వ క్లబ్ తక్షణ స్వాధీనంకై సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు మూడు రోజులపాటు దీక్షలు**

**- ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడి ని జయప్రదం చేయండి**

**- సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పిలుపు**

మహబూబాబాద్, జులై, 29, నిజం న్యూస్)నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణంలోని శాఖ కార్యదర్శి మరియు సహాయ కార్యదర్శు ల సమావేశం నాగిలి యాకమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు ముఖ్యంగా జులై 31 నుండి మూడు రోజులపాటు రిలే దీక్షలు చేస్తున్నట్టు అన్నారు ఆగస్టు 4 న కలెక్టరేట్ ముట్టడి ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు 50 కోట్లు విలువచేసే పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ క్లబ్ ను గత బిఆర్ఎస్ హయాంలో అక్రమంగా కబ్జా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు చూశారన్నారు 2014 లో కౌన్సిలర్లుగా గెలిచి వాటికి సంబంధించిన వివరాలు అన్నింటిని బయటికి తీసి కబ్జా కాకుండా నాటి నుండి నేటి వరకు మున్సిపాలిటీ సమావేశంలో మరియు ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ఉద్యమించామన్నారు కరపత్రం ద్వారా పట్టణ ప్రజలందరినీ అది ముమ్మాటికి ప్రభుత్వ క్లబ్ అని తెలిసే విధంగా ఉద్యమాలు నిర్వహించామన్నారు ప్రభుత్వ క్లబ్ ను ఎవరు కబ్జా చేయకుండా ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ ఎమ్మెల్యే కలెక్టర్ ఎంపీ, మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ క్లబ్ ను స్వాధీనం చేసుకొని ప్రజల కోసం బహుళ అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మూడు రోజుల పాటు దీక్షలు ఆగస్టు 4న చలో కలెక్టరేట్ ముట్టడిని వందలాదిగా సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పెరుగు కుమార్ రేశపల్లి



నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ నర్రా శ్రావణ్ నాగెల్లి యాకమ్మ, ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మందశంకర్ ఎర్రోజు పద్మ ఆలేటి మహేష్ నాంచారి దాసు అల్లి వేణుగోపాల్ రెడ్డి చిలువేరు వికాస్ తోట రమేష్ మెతుకు కుమార్ గార రవిచంద్రబోస్ ఐలయ్య బోల్ల భద్రయ్య పద్మ బొమ్మెనలాలు తండా శ్రీనాథ్ బల్లెం శ్రీకాంత్ నటరాజ్ ఎండి రఫీ ఎండి షంషీర్ వీరేందర్ నునావత్ బాలు డి రమేష్ ఉప్పలయ్య కూరాకుల పాల్ తదితరులు.

# 108 అంబులెన్స్‌లో సురక్షితంగా డెలివరీ - సజీవ శిశువు జననం

**- ఈ ఎం టి కవిత ను అభినందించినఈ ఎం ఈ బత్తిని మహేష్**



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 29(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కామారం గ్రామానికి చెందిన శ్రీవాణి (వయస్సు: 26 సంవత్సరాలు) పురటి నొప్పి తో బాధపడుతుండగా, ఆమెను కొత్తగూడ పి హెచ్ సి కి తరలించే ప్రయత్నంలో 108 అంబులెన్స్ లోనే బిడ్డ జననం జరిగిన సంఘటన ఉదయం వెలుగులోకి వచ్చింది.కేసు ఐడీ: 36193684, కాల్ సమయం 01:29%ూవీ%. గంగారం1 సెగ్మెంట్‌కి చెందిన అంబులెన్స్ %ు+08ఖూ%5663 వెంటనే కామారం గ్రామానికి చేరుకుంది. ఈ ఎం టి కవిత మరియు పైలట్ ఎస్.కే. ఫక్రుద్దిన్ బాధ్యతలు నిర్వర్తించారుఅంబులెన్స్ లోనే మహిళ లేబర్ లోకి వెళ్లినట్టు గుర్తించిన ఈ ఎం టి కవిత, వెంటనే లెఫ్ట్ లేటరల్, లితోటోమీ పోసిషన్ లో ఉంచి, పెరినేమ్ సపోర్ట్ అందిస్తూ అత్యంత శ్రద్ధగా డెలివరీను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక ఆరోగ్యకరమైన మగ బిడ్డ జన్మించాడు. బిడ్డ మంచి అరుపుతో, శ్వాస తీసుకుంటూ, అప్గర్ స్కోరు 10 తో పుట్టాడు. బిడ్డకు , వేడి, పొడి చేయడం, ముక్కు–నోటి శుభ్రపరిచే చర్యలు తీసుకున్నారు. బిడ్డ బరువు 2.4 కిలోలుగా నమోదైందితదుపరి రీతిలో లిలికొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి)కు చేరుకుని, ఈర్సీపీ డాక్టర్ మనీష్ గారి పర్యవేక్షణలో తల్లి, శిశువు ఇద్దరూ సురక్షితంగా ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉంది.ఈ ఘటన 108 అంబులెన్స్ సేవల అంకితభావానికి శ్రద్ధకు ప్రాణాలను కాపాడే శక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది. బాధిత కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సుందిళ్ల గ్రామంలో..ఉచిత మెడికల్ క్యాంప్



రామగుండం జూలై 29, (నిజం న్యూస్) అర్జీవన్ ఏరియా సింగరేణి ప్రభావిత గ్రామం సుందిళ్లలో..ఆర్జీవన్ జి.ఎం లలిత్ కుమార్ ఆదేశాల మేరకు,మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఇందులో భాగంగా..మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులు, పరిక్షలు,జ్వరం, జలుబు,బిపి,షుగర్, చర్మ వ్యాధులు,కంటి సమస్యలు,తదితర పరీక్షలు చేసి మందులను ఇచ్చారు.వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులు రాకుండా..తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను వివరించారు.మంగళవారం రోజున, నిర్వహించిన సుందిళ్ళ మెడికల్ క్యాంప్ కు,సుమారు 200 మంది హాజరు కావటం జరిగిందని,హెల్త్ ఆఫీసర్ డా.కారం పద్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో..ఎస్.ఓ.టు జి.ఎం ఆంజనేయ ప్రసాద్, ఎ.సి.ఎం.ఓ డాక్టర్ అంబిక హెల్త్ ఆఫీసర్,డాక్టర్ ప్రశాంత్,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి

**-డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి.**

**-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**-క్షేత్రస్థాయిలో గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలి.**

**-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**-సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలి.**



బయ్యారం:జులై.29.(నిజం చెపుతాం)తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలకు నియమాకం అయిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఉమ్మడి వరంగల్ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. మంగళవారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి.హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నెట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. పాటశాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు..

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




రామగుండం జూలై 29, (నిజం న్యూస్)బుధవారం నుంచి, శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో..సాయంత్రం 3 గంటల నుంచి,5 గంటల వరకు అందుబాటులో జిల్లా కలెక్టర్.సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో..తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి,సాయంత్రం 5 గంటల వరకు,తాను అందుబాటులో ఉంటానని,వివిధ సమస్యలు,పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు.మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్,సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో.. సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని,మిగిలిన సమయాల్లో వచ్చి,వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో.. పేర్కొన్నారు.

# ఫోన్ లో 10 లక్షల రూ. ఇవ్వాలంటూ.. ఇద్దరు వ్యాపారులను బెదిరించిన వ్యక్తి అరెస్ట్..

రామగుండం జూలై 29(నిజం న్యూస్) చట్ట వ్యతిరేక పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: గోదావరిఖని 1టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి.గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 18.7.2025 రోజున,ఒక వ్యక్తి కళ్యాణ్ నగర్ లో వ్యాపారం చేస్తున్నటువంటి ఇద్దరు వ్యాపారస్థులకు ఫోను చేసి,ఒక్కొక్కరు తలా పది లక్షల రూ. ఇవ్వాలంటూ..లేనిచో వారి కుటుంబ సభ్యులకు హాని చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినాడు. అంతేకాకుండా,గత కొంత కాలం క్రితం గోదావరిఖని చౌరస్తాలో ఒక వ్యక్తిని మర్డర్ చేసింది నేనేనంటూ అదే పరిస్థితి నీ ఫ్యామిలీకి కూడా పడుతుందని సదరు వ్యక్తులను బెదిరించినాడు.అట్టి ఫోను బెదిరింపులతో భయపడిపోయిన వ్యాపారస్తులు ప్రాణభయంతో భయాందోళన గురై తేది: 22.07.2025 రోజున,ధైర్యం చేసి,ఒక వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు,ఎస్సై కే.రమేష్ కేసు నమోదుచేసి,దర్యాప్తు ప్రారంభించినారు. సదరు వ్యాపారి దరఖాస్తులో..అతనిని బెదిరించిన వ్యక్తి ఫోన్ నెంబర్ తెలుపగా అట్టి ఫోన్ నెంబర్ ద్వారా,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గోదావరిఖని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని,అతనిని గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ కి చెందిన యాదనవేని తిరుపతి సన్నాఫ్ వెంకటి గా గుర్తించి,మంగళవారం రోజున అరెస్టు చేసి,అతని వద్ద బెదిరింపులకు పాల్పడడానికి ఉపయోగించిన,ఫోన్ ను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది అన్ని సీఐ తెలిపారు.నిందితుని వివరాలుతిరుపతి యాదన వేణి,సన్నాఫ్ వెంకటి, వృత్తి హమాలి ఆర్/ఓ చంద్రశేఖర్ నగర్ గోదావరిఖని. నిందితుడు తిరుపతి గత ఐదు సంవత్సరాల క్రితం తన సొంత ఊరు అయినా కాన్కూర్ (హెచ్),ఇందారం, జైపూర్ మండలం మంచిర్యాల జిల్లా నుండి చంద్రశేఖర్ నగర్ గోదావరిఖనికి వచ్చి కిరాణం షాపులలో హమాలీ పని చేసుకుంటూ.. జీవిస్తున్నాడు.ఈ మధ్యనే చంద్రశేఖర్ నగర్ లో ఇల్లు కూడా కొనుగోలు చేసి, కుటుంబంతో ఉంటున్నాడు.కిరాణం షాపు యజమానుల యొక్క కదలికలు రోజు చూస్తూ వారిని బెదిరించి డబ్బులు సులభంగా తీసుకోవచ్చని తేదీ 18.07.2025 రోజున,రాత్రి 10:30 గంటల నుండి,11:00 గంటల మధ్య వారికి ఫోన్లు చేసి బెదిరించాడు.మొదటగా వ్యాపారస్తులు సైబర్ నేరాలకు




సంబంధించింది కావచ్చు అనుకున్నారు. తర్వాత రెండు మూడు రోజులు భయాందోళనలకు గురి అయ్యారు.ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసిన ఎవరిని ఉపేక్షించేది లేదని ఒకవేళ అలాంటి పనులు చేసినట్లయితే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తప్పవని సీఐ హెచ్చరించినారు.ఇట్టి కార్యక్రమంలో.. ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఎస్సై కే.రమేష్, సిబ్బంది ఉన్నారు .

# సింగరేణి సంస్థ సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలి!

రామగుండం జూలై 29,(నిజం న్యూస్) ఐ.కృష్ణ,ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు.ఆర్ జీవన్ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐ.కృష్ణ మాట్లాడుతూ..సింగరేణి సంస్థ 2024-2025 వార్షిక లాభాలు గడించి దాదాపు 4 నెలలు గడుస్తుంది.లాభాలను ప్రకటించటంలో..కంపెనీ అలసత్వం ఆలస్యంను తీవ్రంగా ఖండిస్తున్నాము. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకొచ్చి లాభాలను వెంటనే ప్రకటించేటట్లు చేయాలి.అధికారంలో.. ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మిక లాభాలను ప్రకటించి,కార్మికుల వాటా 40 శాతం




చెల్లించాలి.సింగరేణి కంపెనీ లాభాలను ప్రకటించకపోవడంపై కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి,లాభాన్ని ప్రకటించే విధంగా కృషి చేయాలని సింగరేణిలో.. పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.ఇట్టి సమావేశంలో.. యూనియన్ రీజన్ ప్రధాన కార్యదర్శి ఈ.రామకృష్ణ యూనియన్ ఆర్ జి వన్ డివిజన్ సెక్రెటరీ సీ.హెచ్.శేఖర్ ఐ.ఎఫ్ టీ యు నాయకులు ఐ.రాజయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఊరకుంట పోచమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ ఎన్నిక



జడ్చర్ల జులై 29, (నిజం చెపుతాం) పోచమ్మ దేవాలయంగౌరవ అధ్యక్షులు గా . కుమారస్వామి,స్థానిక కౌన్సిలర్ అధ్యక్షులు గుండు ఉమాదేవి వెంకటేష్ ల ఆధ్వర్యంలో 19-08-2025 నాడు జరిగే బోనాల పండగ ఉత్సవ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సంవత్సరం పోచమ్మతల్లి బోనాలకు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మాడమోని నర్సింహాని ఎనుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బత్తుల బాలుని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పూసలశ్రీశైలం, వండ్ల రావేందర్, చీకురిశ్రీను, డాళ్ళనరేష్, కుమ్మరిరవి, వండ్లశ్రీను, సుంకసారిశివకుమార్కోశాధికారి గా దయాకర్ గౌడ్ సెక్రెటరీ గా హరీష్ కార్యదర్శులు గా మంగళి లక్ష్మయ్య పూసల రాము సందుల రాజు కోర్వాలి కిషోర్ఐత్రమోని శంకర్ పండ్ల శ్రీకాంత్ సలహాదరులుగా పిట్టలమురళి, కావాలనర్సింహా,వంగూరునర్సింహా,కోట్ల ప్రశాంత్ రెడ్డి,ఉమాశంకర్ గౌడ్,గుడ్ల అంజిబాబు, గిరామోనినర్సింహులు, పండ్ల కృష్ణయ్య, వర్ల జంగయ్య, సుంకసారి శంకరయ్య, విట్టల రఘు, దుర్గం రాము, పాతబజార్ శివ సుంకసారి శివప్రసాద్,జినురాల సత్యం, వీడియో శ్రీను లను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు కింద పడి చిన్నారి మృతి




మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 29 (నిజం చెపుతాం) జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబటి పల్లి గ్రామానికి చెందిన సింగనేని మల్లేష్, భాగ్య దంపతుల మూడేళ్ల చిన్నారి శ్రీహర్షిని ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదర్యపడవద్దు అండగా ఉంటాము మంత్రి సీతక్క

## - దసరా కానుకగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మీ అందరిని ఆదుకుంటాం..

ఏటూరునాగారం(ములుగు) జులై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఏటూరు నాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కొండాయి గ్రామం లో ఉన్నా. ఎస్సి కాలని హరిజన వారు జంపన్న వాగు పై రోడ్డు తెగడంతో ఇంటి స్థలాల కోసం దొడ్ల గ్రామ శివారు అడవిలో గుడిసెలు వేసుకొని ఉన్నా విషయం మంత్రి సీతక్క దృష్టికి పోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను వారి వద్దకు పోయి వారి సమస్యలను అడిగి తెలుసుకోమని ఆదేశించగా సీతక్క ఆదేశాల మేరకు అక్కడికి ఫారెస్ట్ అధికారులు, పోలీస్ అధికారులు తహసిల్దార్ అధికారులు ఉన్నతాధికా యంత్రాంగం తో కలసి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పోవడం జరిగింది.పార్టీ నాయకులు వారితో మాట్లాడుతూమంత్రి సీతక్క మీకు అందరికీ నాయం చేస్తారని అదేవిధంగా మీరు అందరూ కలిసి ఎక్కడైతే కొండాయి గ్రామస్తులు అందరూ కలిసి ఇల్లు కట్టుకుంటారో చెప్పమని ముందుగా అడిగినారని అందరూ కూడా ఒక దగ్గరా కట్టుకుంటామంటే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి 15 ఎకరాల భూమిని కొండాయి గ్రామస్తుల ఇండ్లకు కేటాయించడం జరిగిందని, మరల గ్రామస్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొంత విరామం ఏర్పడిందని, మళ్లీ మినీ గోవిందరాజుల జాతర సందర్భంగా ప్రజలందరితో మాట్లాడితే ఒకే దగ్గర కట్టుకుంటామంటే కొండాయి మల్యాల వారికి 220 ఇందిరమ్మ ఇండ్ల పేర్లను మంజూరు కి కలెక్టర్కి మంత్రి కి పంపించడం జరిగిందని ఇల్లు కూడా ఈ దసరాకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంతలోనే కొండాయి గ్రామస్తులు ఎస్సీ కాలనీ వారు ఇలా రావడం చాలా బాధగా ఉందని కనుక వారికి ఒక దగ్గర ఇంటిస్థలాలుకేటాయించేందుకు అధికారులతో మాట్లాడి చేస్తామని అన్నారు.2023 లో జంపన్న వాగు ఉధృతికి కొంతమంది దొడ్ల గ్రామస్తులు ఇల్లు లోకి నీళ్లు వచ్చి 35 నుండి 40 వరకు ఇల్లు కూడా దెబ్బతిన్నాయని వారికి కూడా ఇంటి స్థలాలు కేటాయించేందుకు మంత్రి సీతక్క దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతామని వారందరికీ కూడా ఇంటి స్థలాలు వచ్చే విధంగా చేస్తామని అన్నారు అన్నారు.సీతక్కకొండాయి గ్రామస్తులకు రహదారి కోసం బ్రిడ్జి కోసం 16 కోట్ల 50 లక్షలు తోని బ్రిడ్జిని సాంక్షన్ చేయడం జరిగిందని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 15 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఇందిరమ్మ ఇంట్లో కూడా దసరాకు 220 ఇండ్లు మంజూరు చేశారని మరలా ఇలా రావడంతో మళ్లీ



ఆలోచిస్తున్నారని తెలిపారు.కనుక ఎవరు చెప్పినా మాటలు వినకుండా ఉంటే అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని తెలియజేసినారు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విని అందరు కూడా తమ ఇండ్లకు పోయారని తెలిపారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, యూత్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ కుమార్,డైరెక్టర్ వంగపండ్ల రవి, ఉపసర్పంచ్ మహేష్, తిప్పనపల్లి రవీందర్, అనిల్ , అన్వర్, ఆలం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరం. డాక్టర్ అభినవ్.



ఏటూరునాగారం(ములుగు)జులై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముప్పనపల్లి గ్రామంలో కస్తూర్బా పాఠశాలలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 55 విద్యార్థులకు జలుబు దగ్గు తలనొప్పి జ్వరంతో కడుపు నొప్పితో బాధపడే వారిని పరీక్ష చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత మరియు పరిసరాల శుభ్రత పోషకాహార విలువలను గురించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. హాస్టల్లోని భోజనాన్ని వారు ఉండే ప్రాంతాలను పరీక్షించారు. ఇందులో డాక్టర్ స్నేహ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే...

## - శిలాపలకం ఆవిష్కరణ. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)జులై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ. స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని



విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అతున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు. పి.యం.శ్రీ. పథకంలో భాగంగా టి.జి., మోడల్ స్కూల్ కి విడులైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్దులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి



ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఇది మనలాంటి వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అబివృద్ధికి, విద్యార్థులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా పి.యం.శ్రీ.పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలసి విద్యార్థులకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చాలి




తొర్రూరు జూలై29(నిజం చెప్పుతాం)వంటలకు యూరియా కొరత రైతులను వేధిస్తుందని, దానిని వెంటనే తీర్చాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూర ప్రాంతాల నుంచి రైతులు మండల కేంద్రానికి వచ్చేలోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు సహకార సంఘాలలో అరకొరగా నిల్వలు ఉండడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి యూరియా అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకన్న, బిక్షపతి, సాయిలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

**- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జులై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీకేసులు,పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీహాస్టళ్లనుసందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ






కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు.ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయండి



తొర్రూరు జూలై29(నిజం చెప్పుతాం) యు.ఎస్.పి.సి మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆగస్టు 1న జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు తొర్రూర్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు మురళీకృష్ణ, టిపి టీఎస్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు సూరం ఉపెందరర్ రెడ్డి గారలు మాట్లాడుతూ ఐదు పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, పిఆర్సి ని అమలు చేయాలని ,బదిలీతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని, జీవో నెంబర్ 25 సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక్క ఉపాధ్యాయుడు ఉండాలని, సిపిఎస్ రద్దు చేయాలని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు కొండ నాగమల్లయ్య, కొండం జనార్ధన్, పులిపాటి తిరుమలేష్, కొలుపుల శ్రీను, ఈదురు రమేష్, బొమ్మెర కృష్ణ, దర్గయ్య, సబియాభాను , వెంకటేశ్వర్లు ,చైతన్య, జ్యోతి, వంశీకృష్ణ, వెంకన్న, రవీందర్ రెడ్డి, రంజిత్ కుమార్, రాజన్న, రజనీకాంత్, సంపత్, రమేష్, సునీత , బాలు నాయక్, శేఖర్, కోట జనార్ధన్, రవీందర్నాయక్, కోట వెంకటేశ్వర్లు, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జులై29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులనుఅడిగితెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని,





డ్రగ్స్టోర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్పెట్టిసమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ను అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఆర్ఎఫ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**- మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్ ల తో కలిసి ఎన్ డి ఆర్ ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) అధికారులతో సమావేశం నిర్వహించారు.**

మహబూబాబాద్, జులై.29,( నిజాం న్యూస్)ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ, తక్షణ చర్యలు, సహాయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ప్రకృతి విపత్తులు, ముఖ్యంగా వరదలు, భూకంపాలు, తుపాన్లు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరంగా చర్చించారు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం విపత్తు సమయంలో ప్రజలను రక్షించే విధానాలు, సహాయ చర్యలు, అత్యవసర సేవల అందుబాటును మెరుగుపరచడం, విపత్తు నివారణ చర్యలపై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించింది. అలాగే, మునుపటి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, విపత్తు నిర్వహణలో మెరుగైన విధానాలను అమలు చేయాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, విపత్తు సమయంలో వేగంగా స్పందించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు, అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం త్వరలో జిల్లాలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ (అభ్యాసం) నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు జిల్లాలో 20 మందితో కూడిన ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఈ రోజు నుండి ఆగస్ట్ 14 వ తేదీ వరకు మునిసిపాలిటీలలో, గ్రామాలలో అవేర్ నేస్ కార్యక్రమాలు నిర్వహిస్తారని వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో పాల్గొని ఏదైనా విపత్తు సమయంలో తక్షణ సహాయం పై శిక్షణ ఇస్తారని అన్నారు ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ



కృష్ణవేణి, జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్, ఎ.ఎస్.ఐ. ప్రదీప్ కుమార్, నరేందర్ సింగ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, మునిసిపల్, విద్యుత్, రోడ్లు-భవనాలు, తాగునీరు తదితర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ పవన్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజాసాబ్' నుంచి సంజయ్ దత్ లుక్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ లుక్ ఒకటి తాజాగా విడుదల చేశారు.ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'రాజాసాబ్' నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై హైప్ క్రియేట్ చేసేలా ఉంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజయ్ దత్ పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చూస్తుంటే అర్థమవుతోంది.

# పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం

**- రైతాంగ ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్**
**- రైతుల వ్యవసాయ రక్షణకు ఉద్యమాలే శరణ్యం**
**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 29(నిజం న్యూస్)ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. ఈరోజు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను




విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్ ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్ నాయకులు కొండం వీరేంద్ర స్వామి బిఆర్ఎస్ మండల నాయకులు కడారి కుమారస్వామి గ్రామ అధ్యక్షులు పెసరు సాంబ రాజ్యం బిఆర్ఎస్ నాయకులు బుర్రి సాగర్ తనుగుల శ్రీకాంత్ ఆదివాసి సంఘ నాయకులు ఆకుల కుమార్ మాజీ సర్పంచులు మొలుగూరి చంద్రమౌళి కర్నే సాంబయ్య పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య ఆకుల రాజేందర్ కొప్పుల సమ్మక్క వక్కల రాజమౌళి సూరయ్య గుర్రం రవి శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఎస్‌తో అతిసారం నివారణ

**- డాక్టర్ అడ్డాల.**




కాకినాడ, జూలై 29 (నిజం ప్రతినిధి)స్థానిక రమణయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ చక్కెర, ఉప్పు కలిపిన నీటిని తాగించడం వలన అతిసారం నుండి కాపాడవచ్చునని అని కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఐడిఏ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో అతిసారం నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విరోచనాలు, వాంతులు కారణంగా శరీరంలోని నీరు కోల్పోయిన వ్యక్తికి ఇచ్చే ఓ ఆర్ ఎస్ ద్రావణంలో చక్కెర లవణాలు ప్రత్యేకంగా సోడియం, పొటాషియం ఉ ంటాయని అన్నారు. వాంతులు, విరేచనాల వలన శరీరంలో ఎక్కువ ద్రవాన్ని కోల్పోతామన్నారు. మన శరీరం ప్రాథమిక విధులను నిర్వహించడానికి నీరు అవసరమన్నారు. అవసరమైనంత నీరు లేకపోతే డిహైడ్రేషన్ వస్తుందని డాక్టర్ అడ్డాల తెలిపారు. అనంతరంమహిళలందరికీ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, డాక్టర్ శిరీష, ప్రసాద్ నాయుడు, రాజా, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ను కలిసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ను కలసి విన్నవించినట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల పర్యటనకు వచ్చిన విజయానంద్ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల కలెక్టరేట్ లో కలుసుకున్నారు. వివిధ అంశాలపై సిఎస్ తో చర్చించారు. బాపట్ల ప్రగతికి తీసుకోవాల్సిన అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో ఎత్తిపోతల పథకాల ఆవశ్యకతను సీఎస్ కు వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయాన్ని సిఎస్ తో చర్చించినట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల సూర్యలంకను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందజేయాలని సిఎస్ ను కోరినట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. పాండురంగపురం నుండి ఓడరేవు వరకు అభివృద్ధి చెందే అవకాశాలపై ప్రధాన దృష్టి సారించాలని కోరినట్లు నరేంద్ర వర్మ



తెలిపారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన ట్రాన్స్ ఫార్మర్ల విషయంలో స్పందించాలని కోరారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా అవసరమైన సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కోరారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని కట్టావాద రైతుల ఆందోళనను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడంతో అక్కడి రైతుల ఆందోళనను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో 800 ఎకరాలకు సాగునీరు అందించే కట్టవాద వంటకాలువకు అవసరమైన విద్యుత్ ను అందించేందుకు సహకరించాలని కోరారు.అటవీ శాఖ సంరక్షణలో ఉన్న భూమిని పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. దీనివల్ల బాపట్ల సూర్యలంక పర్యాటక కేంద్రం అద్భుతంగా ఆవిష్కృతమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే సూర్యలంక అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున స్పందించిందని తెలిపారు. 97 కోట్ల రూపాయల మేర ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. సూర్యలంక తీరం మరింత అభివృద్ధి చెందే పుష్కలమైన అవకాశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఈ తీరాన్ని ఒక అద్భుతమైన మణిహారంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. తాను చేసిన ప్రతిపాదనలపై సిఎస్ విజయానంద్ సానుకూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో తన ప్రతిపాదనలు అన్ని అమలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమస్యలను రాష్ట్ర విజయ నందన్ కు వివరించిన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చారువాక..



బాపట్ల (నిజం చెపుతాం )రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇప్పటివరకు రాలేదని,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు,దళిత నిరుద్యోగులకు ఎలాంటి లోన్లు మంజూరు కాలేదని, గ్రామాల్లో ఎక్కువ సమయం కరెంటు కోత విధిస్తున్నారని, బాపట్ల జిల్లాలో ఇసుక అందని ద్రాక్ష లాగా ఉ ందని, ఎస్సీ ఎస్టీ కేసు బాధితులకు పరిహారం అందడం లేదని, దళిత వర్గాలకు ప్రభుత్వం అండగా ఉండి,ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో దళిత స్మశానాలు కొంత భూమి కేటాయించాలని,వీటన్నిటిని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి దళితులకు మేలు చేయాలని సి ఎస్ కు వివరించడం జరిగింది.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయనంద్ కి ఇవ్వటం జరిగింది. సిఎస్ కలిసిన వారిలో భీమ్ ఆర్మీ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొంచర్ల వినయ్ రాజు, పి యోహాను మోజెస్ నాని ఏసుబాబు కలిశారు

# పార్లమెంట్ వేదికగా కాకినాడ అభివృద్ధిపై దృష్టి సారించిన ఎంపీ సానా సతీష్ బాబు

**- మంత్రుల సమాధానాల్లో రాష్ట్ర అభివృద్ధికి స్పష్టత**

కాకినాడ, జూలై 29 (నిజం ప్రతినిధి):రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు జూలై 28 మరియు 29 తేదీల్లో పలు కీలకమైన అంశాలను ప్రస్తావించారు. కేంద్ర మంత్రులు ఇచ్చిన సమాధానాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను స్పష్టంగా వెల్లడించాయి.స్మార్ట్ సిటీస్ మిషన్ కాకినాడకు దేశంలో ప్రత్యేక స్థానం.సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ టోకహాన్ సాహూ సమాధానం ఇచ్చారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కు 1,860 కోట్లు మంజూరు కాగా, కాకినాడకు 490 కోట్లు విడుదలయ్యాయి. ఇందులో 99 శాతం నిధులు వినియోగించడంతో కాకినాడ దేశంలో ఉత్తమ స్మార్ట్ నగరాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని మంత్రి తెలిపారు. పట్టణ రవాణా, సరస్సుల అభివృద్ధి, మురుగు శు ద్ధి కేంద్రాలు, డిజిటల్ సదుపాయాలు, స్మార్ట్ పాలన వంటి విభాగాల్లో పనులు జరిగినట్టు వివరించారు.వ్యూహాత్మక ఖనిజాలపై దృష్టి రాష్ట్రంలో 4 ఎన్ఎంఈటీ ప్రాజెక్టులుకేంద్ర గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఎన్ఎంఈటీ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని తెలిపారు.వీటి కోసం 11 కోట్లు మంజూరయ్యాయని, ప్రధానంగా నికెల్, రెయిర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి ఖనిజాల అన్వేషణకు ఈ ప్రాజెక్టులు దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఎరువుల రవాణా కాకినాడ పోర్ట్‌కి కేంద్రం



ప్రశంససానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు పోర్టులు, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్‌ల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ సమాధానం ఇచ్చారు.గత ఐదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏ పోర్టు నుంచీ ఎరువులు కోస్టల్ షిప్పింగ్ ద్వారా రవాణా కాలేదని తెలిపారు.అయితే కాకినాడ డీప్ వాటర్ పోర్ట్ 20,000 టన్నుల ఎరువుల దిగుమతిని రోజూ నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉందని చెప్పారు. పూర్తిగా ఆటోమేటెడ్, క్లోజ్డ్ వేర్‌హౌస్ వ్యవస్థతో పనిచేస్తోంది.దేశంలో ఎరువుల దిగుమతిలో టాప్ 3 పోర్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. కొత్త ఎరువుల పోర్ట్ అవసరం లేదని, ఇప్పటికే ఉన్న సదుపాయాలు సరిపోతాయని కేంద్రం అభిప్రాయపడిందని వివరించారు.కోస్టల్ షిప్పింగ్‌కు 40% రాయితీలు, ప్రాధాన్య బర్తింగ్ వంటి ప్రోత్సాహక చర్యలు అమలులో ఉన్నాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం 8,700 మంది యువతకు ప్రాజెక్ట్‌లో ప్రవేశంకార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష్ మల్హోత్రా సమాధానం ఇచ్చారు.2024 బడ్జెట్‌లో ప్రారంభించిన పీఎంఇంటర్న్‌షిప్ స్కీమ్ ( పీఎంఐఎస్)లో మొదటి దశలో 6.21 లక్షల దరఖాస్తులు వచ్చాయి.82,000 ఆఫర్లు ఇచ్చినవారిలో 8,700 మంది విద్యార్థులు ఇప్పటికే ఇంటర్న్‌షిప్ ప్రారంభించారు.రెండో దశలో ఇప్పటివరకు 72,000 కొత్త ఆఫర్లు వెలువడ్డాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన జిల్లాలవారీగా దరఖాస్తుల వివరాలు అనుబంధంగా ఇవ్వబడ్డాయి. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు వంటి రంగాల్లోనూ ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందుబాటులో ఉ న్నాయి. ఎస్ టి, ఎస్ సి, ఓ బి సి, మహిళలు, గ్రామీణ యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తెలుగు భాషలో పథకం వివరాలు అందుబాటులో ఉన్నాయి.పార్లమెంట్ వేదికగా రాష్ట్రానికి అవసరమైన ప్రాధాన్య అంశాలపై శ్రీ సానా సతీష్ బాబు గారు ప్రశ్నల ద్వారా కేంద్ర దృష్టిని ఆకర్షిస్తూ, కాకినాడ అభివృద్ధికి, ఖనిజవనరుల వినియోగానికి, యువతకు అవకాశాలు కల్పించేందుకు కీలక పాత్ర పోషిస్తున్నారు.తదుపరి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన ప్రముఖ నటుడు మరియు మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మభూషణ్ అవార్డు గ్రహీత కమల్ హాసన్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు.

# మోడరన్ లో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన







ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... జూలై 29...నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో వికాస ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్ మేళాను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 12 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 229 మంది అభ్యర్థులు హాజరవగా 93 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... నియోజవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేయాలని లక్ష్యంతో ప్రతివారం క్రమం తప్పకుండా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవారం జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేసిన మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం జి. వి. రావు..మాట్లాడుతూ.... యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నారపరెడ్డి బలరాం, మోడరన్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, మోడరన్ డిగ్రీ కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ జి. మాణిక్యం, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# పి4 బంగారు కుటుంబంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు.**

కాకినాడ, జూలై 29 (నిజం ప్రతినిధి):ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నా కొన్ని కుటుంబాలు ఇంకా అట్టడుగు స్థాయిలోనే ఉండిపోతున్నాయని గ్రహించిన సీఎం చంద్రబాబు నాయుడు పి4(పబ్లిక్ ప్రయివేటు ప్రజల పార్ట్నర్షిప్)పథకం ప్రవేశపెట్టారని కాకినాడ నగరంలో స్థితిమంతులు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు)పిలుపునిచ్చారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలో పి4పథకంపై ఎమ్మెల్యే కొండబాబు అధ్యక్షతన నగరంలోని వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, భవన నిర్మాణ దారులు, వైద్య ప్రముఖులు, విద్యా సంస్థలు ప్రతినిధులు, ఉద్యోగులతో అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా కాకినాడ పాల సంస్థ అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమం సారాంశాన్ని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ 4 కార్యక్రమంలో దత్తత తీసుకున్న వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభలో తెలియజేశారు.ఈసందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదరికంలో అట్టడుగున ఉన్న పేద ప్రజలను పైకి తీసుకువచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, ధనవంతులు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగ్యస్వామమై కాకినాడలో విజయవంతం చేయాలని సూచించారు. 20నుండి25కుటుంబాలకు చేయూత ఇచ్చేందుకు మునిసిపల్ ఉద్యోగులు సిద్ధంగా ఉ న్నారన్నారు.సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పి4కార్యక్రమం చేపట్టారని పేదలను ఆదుకునేందుకు పి4కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. గతంలో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో స్థిరపడిన తెలుగువారిని భాగస్వాములు చేసి పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఆదాయాన్ని బట్టి ఖర్చులు ఉండాలి.





విచ్చలవిడిగా ఖర్చులు చేస్తే కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. గతంలో విజన్2020ప్రవేశపెట్టి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు 2047 విజన్ తో ముందుకు వెడుతున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి వైపు తీసుకువెళ్లిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని, అయినప్పటికీ కొంత మంది పేదలు అట్టడుగు స్థాయిలో ఉండిపోతున్నారన్నారు. కాకినాడ నగరంలో సుమారు 15వేల కుటుంబాలు పేదరికానికి దిగువన ఉండిపోయాయని సర్వేలో గుర్తించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, లయన్స్, రోటరీ వంటివి ఎంత సహకారం అందించినా పేదల కుటుంబాల్లో మార్పు రావడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు పి4 పథకం కింద పేదవారికి సాయం చేయాలని,స్థితి మంతులు వారి పరిధిలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు.కాకినాడ స్మార్ట్ సిటీ ఏర్పాటు అయ్యాకా నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసామని, ప్రతిఒక్కరు సాయం అందించాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ దగ్గర ఫండింగ్ లేదు.. మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచించి చేయగలిగింది చేస్తామని అధ్యక్షుడు గ్రంధి బాబ్జి పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత మేర ఎప్పుడూ సాయం చేస్తామని ఈ పథకం ద్వారా నెలకు లక్ష రూపాయలు వ్యయం చేస్తామని ఎన్సీఎస్ నారాయణమ్ మురళి అన్నారు.షిప్పింగ్ ఏజన్సీస్ బాబు మాట్లాడుతూమా ప్రతినిధులతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగాలన్నారు.ఒక కమిటీ ఏర్పాటు చేసి నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని, పి4 పథకానికి తన సహకారాన్ని అందిస్తామన్నారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూనెలకు లక్ష రూపాయలు తగ్గకుండా సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వ్యాపార వేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్ సమావేశానికి హాజరైన వివిధ సంస్థల ప్రతినిధుల చేత పి 4 బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా మారుతామని నినాదాలు చేయించారు.ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డా.పృథ్విచరణ్, టిపిఆర్ఓ శైలజ, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినవైసీపీ రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసవ పున్నారెడ్డి



బాపట్ల (నిజం చెపుతాం) వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వై వి సుబ్బారెడ్డి కి, సజ్జల రామకృష్ణ కి, మేరుగ నాగార్జున కి, లేళ్ళ అప్పిరెడ్డి కి, కోన రఘుపతి లకు కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసపున్నారెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని, తిరిగి వైసిపి అధికారంలోకి రావడం ఖాయం అని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చాలని, ప్రజా సమస్యల పైన వైసిపి పార్టీ పోరాడుతుందని,జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని మోదుగుల బసవ పున్నారెడ్డి తెలిపారు

# తప్పిపోయిన ఇద్దరు బాలికల ఆచూకీని 3 గంటల్లో ట్రేస్ చేసిన పోలీసులు

కాకినాడ, జూలై 29 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలం ఎస్. అచ్యుతాపురం గ్రామానికి చెందిన తప్పిపోయిన ఇద్దరు బాలికల ఆచూకీని ఇంద్ర పాలెం పోలీసులు 3 గంటల్లో అమలాపురంలో విజయవంతంగా గుర్తించారు. ఇంద్ర పాలెం ఎస్ఐ, వారి సిబ్బంది ముమ్మర దర్యాప్తు చేపట్టి, బాలికను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారు.వివరాల్లోకి వెళితే,ఎస్. అచ్యుతాపురం నివాసి తంగేళ్ల సూర్య నాగమ్మ (భర్త నరసయ్య, 33 సం.) తమ కుమార్తె జూలై 28, 2025న ఉదయం 8:30 గంటలకు కళాశాలకు వెళ్లిన తర్వాత కనిపించకుండా, రామారావుపేట లోని సంజీవ్ జూనియర్ కాలేజ్ నుండి వెళ్లిపోయిన తంగెళ్ల లావణ్య మైనర్ కుమార్తె తో వెళ్లి పోయినదని తెలిసి రాత్రి 10:00 గంటలకు ఫిర్యాదు అందిన వెంటనే, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. వీరబాబు కేసు నమోదు చేసినారు మరియు తదుపరీ ఉన్నత అధికారులైన,సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ జి. బిందు మాధవ్, మరియు కాకినాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు పాటిల్ దేవరాజ్ మనీష్, వారి ఆదేశాల మేరకు కాకినాడ రురల్ ఇన్స్పెక్టర్ డీఎస్ చైతన్య కృష్ణ సూచనల మేరకు, ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. వీరబాబు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ మరియు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బాలిక అమలాపురం వైపు వెళు తున్నట్లు గుర్తించి, అమలాపురం పోలీసుల సహకారాన్ని కోరారు.



వారి సమన్వయంతో కూడిన కృషి ఫలితంగా, తప్పిపోయిన బాలికలును ఉదయం అమలాపురంలో కనుగొని, బాలికలును వారి తల్లిదండ్రులకు అప్పగించినారు, దీనిపై బాలికల తల్లిదండ్రులు పోలీస్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియపరుచుకున్నారు.కాకినాడ జిల్లా పోలీసులు చూపిన అప్రమత్తత, వేగవంతమైన చర్యలు మరియు ఇతర పోలీసు విభాగాలతో సమర్థవంతమైన సమన్వయంతో బాలికలును సురక్షితంగా గుర్తించి, కుటుంబానికి అప్పగించిన కాకినాడ రూరల్ సి ఐ చైతన్య కృష్ణ మరియు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. వీరబాబుని వారి సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.

# ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దాడి..

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం చంద్రంపాలెం నిజం బ్యూరో ( రామరాజు) జులై 29 :-

చంద్రంపాలెం లో జరిపిన దాడుల్లో మల్లేశ్వరరావు తండ్రి పెద్ద కృష్ణ వయసు 42 సంవత్సరాలు శెట్టిబలిజ, నివాసం ఉప్పరగూడెం చంద్రపాలెం సామర్లకోట అను వ్యక్తి దగ్గర నుండి 20 లీటర్ల నాటుసారా మరియు 400 లెటర్లు బెల్లపు ఊట తో అరెస్ట్ చేసి రిమైండ్ కి తరలించడం జరిగింది . ఈ దాడుల్లో సిఐ కె రామ్మోహన్రావు ఎస్సై కుమార్ తదితరులు పాల్గొన్నారు



# నాటుసారాయి రహిత గ్రామంగా గుడారిగుంట....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జులై 29:- కాకినాడ అర్బన్ మండలం,గుడారిగుంట ను నాటుసారాయి రహిత గ్రామంగా ప్రకటిస్తున్నట్లు కాకినాడ నార్త్ ప్రహ్ %d% ఎక్సజ్ సర్కిల్ ఇన్స్పెకర్ శ్రీ కె. రామమోహన్ రావు తెలిపారు. మంగళవారం (29-7-25) గుడారి గుంట సచివాలయం వద్ద వారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి గ్రామ కమిటీ సభ్యులు తో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 పథకం పై విస్తృతం గా ప్రచారం నిర్వహించి ప్రజలకు నాటుసారాయి జోలికి వేళ్ళకుండా ప్రత్యామ్నాయ జీవానాదారాలు కల్పిస్తున్నట్లు తెలిపారు అన్ని ప్రభుత్వాశాఖలసహకారం, సమన్వయము తో నాటుసారాయి ని గుడారిగుంట లో నిర్మూలించినట్లు, అందుకు గాను గుడారిగుంట ను నాటు సారాయి రహిత గ్రామంగా ప్రకటించినట్లు ఇన్స్పెక్టర్ కె. రామమోహన్ రావు తెలిపారు.

# హైడ్రాల్ పవర్ ప్రాజెక్టు అనుమతి ఇచ్చిన జీవోలను రద్దు చేయవలసిందే

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జులై 29 హైడ్రాల్ పవర్ ప్రాజెక్టు అనుమతి ఇచ్చిన జీవోలను రద్దు చేయవలసిందే. కోర్టులు చెప్పినా పట్టించుకోరా. గిరిజన ప్రాంతం భూభాగం అంత గిరిజనులదేనని. మన్యం జిల్లా లో రద్దు చేసిన హైడ్రల్ పవర్ ప్రాజెక్ట్ ల రద్దు గిరిజనుల పోరాట విజయమేననీ అనుమతులు అన్ని రద్దు చేయాలని. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. జీకే వీధి మండలం పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ. 1995లో సమత బిర్లా మైనింగ్ కంపెనీకి మధ్య ఉమ్మడి విశాఖ జిల్లా అనంతగిరి మండలం నిమ్మ ల పాడుకాల్సినింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఒకసారి రాష్ట్రప్రభుత్వంపునం పరిశీలించాలని 5 షెడ్యూల్ భూభాగమంతా గిరిజనులదేనని గిరిజన ప్రాంతంలో గిరిజన నేతరులకు ఏ రకమైన హక్కు లేదని అలాగే ప్రభుత్వం కూడా గిరిజనేత రుగానే భావించాలని సుప్రీంకోర్టు తీర్పుఇచ్చిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వాలు ఎందుకు ఆ తీర్పు అమలు చెయ్యావాని నిలదీశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదాని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 51 తీసుకురావడం జరిగిందని తక్షణమే ఈ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్.కు వ్యతిరేకంగా గిరిజ నూలు సాగిస్తున్న పోరాటానికి వెనక్కు తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం పార్వతిపురం మన్యం జిల్లాలో రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేస్తూ జీవో నెంబర్ 12 విడుదల చేసిందని చెప్పారు. అలాగే మిగతా ప్రాజెక్టులకు ఇచ్చిన జీవోను రద్దు చేయాలని అల్లూరు జిల్లా అనంతగిరి మండలం. పెద్దకోట పంచాయతీ రేగుల పాలెం 18 00మెగావాట్లు, గుమ్మకోట పంచాయతీ గుజ్జెలి 1400, టోకూర్ పంచాయతీ చిట్టెంపాడు800. పార్వతిపురం మన్యం జిల్లా, కురు కుట్టి ప్రాంతంలో1200. మక్రివలస



ప్రాంతంలో 1000 జీకే వీధి మండలం దుప్పుల వాడ బూచి కొండ పంపు స్టోరేజ్ 1400 మెగావాట్లు. చింతపల్లి మండలం ఎర్రవరం 1200. అనంతగిరి దేవరపల్లి మండలాల సరిహద్దు ప్రాంతం చీమలపాడు ఎత్తిపోతల హైడ్రో పవర్ ప్రాజెక్టు డాం రైవాడ ప్రాంతాలలో ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు హక్కులకు భంగం కలిగిస్తున్నాయని మండి పడ్డారు, గిరిజన ప్రాంతంలో ఉన్న నింగి నేల భూమి అడవి నీరు మొత్తం అంతా గిరిజనులదేనని అన్నారు.ఈ భూభాగమంతా కార్పొరేట్ శక్తులకు అంబానీ ఆధానిలకు అప్పగించే కుట్ట జరుగుతుందని గిరిజనులంతా పోరాటానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి. అంపురంగి బోజ్జిబాబు. పార్టీ నాయకులు. గదుతూరి సత్యనారాయణ. బాకూరి కోటేశ్వరరావు. పాంగిబాలయ్య. బాబురావు. పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో మ్యూటేషన్ తో ఆస్థి పన్నుల్లో పేరుమార్పు ఇక సులభతరం వేగవంతం కమిషనర్ భావన

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 29:- కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు, ఆస్థిపన్ను పేరుమార్పునకు ఆటో మ్యూటేషన్ విధానంతో సులభతరమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కమీషనర్ భావన తెలిపారు. . ఆస్థుల రిజిస్ట్రేషన్ సమయంలో, ఆస్థి యజమానిపై పన్ను పేరు మార్పులకు జరుగుతున్న ఇబ్బందులు, జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆటో మ్యూటేషన్ విధానం అమలు చేస్తుండగా, వచ్చిన ఫలితాలతో మొదటగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ లలో ఈ విధానం ఆగస్టు 1వ తేదీ నుండి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీంతో ఇకపై ఆస్థులు కొనుగోలు, అమ్మకాలు జరిగినపుడు పన్ను పేరుమార్పుకు కార్పొరేషన్ కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్థి, ఖాళీ స్థలములపై ఉన్న పాత బకాయి చెల్లించి, పన్ను పేరుమార్పునకు సంబంధించి మ్యూటేషన్ ఛార్జీలు చెల్లించిన వెంటనే పన్ను పేరుమార్పు పత్రములను ఎటువంటి కాలయాపన లేకుండా మ్యూటిషన్ పత్రాలు పొందవచ్చువని కమిషనర్ భావన తెలిపారు.



నూతనముగా ప్రవేశపెట్టిన ఈ సేవలను నగరప్రజలు అంతా ఉపయోగించుకోవాలని కమిషనర్ భావన విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 29..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా "ఆపరేషన్ మహాదేవ్"సెల్యూట్ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పహల్గం మాస్టర్ మైండ్ ఉగ్రవాదితో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను భారత సైన్యం అంతమొందించిన నేపద్యంలో హసన్ బాద జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు గ్రాస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేయజేశారు. అనంతరం గ్రామస్థులు అందరూ స్వీట్స్ పంచుకొని సంబరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




# ఒకే ఒక్కడు..... 20 వేల మొక్కలు నాటిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యావరణంపై అభిమానంతో 20 వేల మొక్కలు నాటి అరుదైన మైలురాయిని దాటిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్తన పుట్టిన రోజున 225 మొక్కలను స్వయంగా నాటి దేశంలోనే రికార్డు సృష్టించిన ఛైర్మన్విశ్వగురు ఫౌండేషన్ ద్వారా వరల్డ్ రికార్డు నమోదుసొంతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని 2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలో ప్రారంభించిన ఛైర్మన్12 ఏరియాల్లో 56 చోట్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటిన ఛైర్మన్35 చోట్ల మినీ వనాలుగా పెరుగుతున్న మొక్కలుఇప్పటికే తన పర్యావరణహిత చర్యలకు పలు అవార్డులు అందుకున్న సింగరేణి ఛైర్మన్కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకుల ప్రజా ప్రతినిధులు ఒకే ఒక్కడు..... 20 వేల మొక్కలు...దేశంలో మరెక్కడ నమోదు కాని విశిష్టమైన రికార్డు సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తాను ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా మరో 225 మొక్కలు నాటి తానొక్కరే 20 వేల మొక్కలను నాటిన అరుదైన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. కొత్తగూడెం ఏరియాలో జీకే ఓపెన్ కాస్ట్ కు సమీపంలో మంగళవారం ఉదయం (29-07-2025న) ఆయన ఏక బిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షించారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన ఎన్.బలరామ్ కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య వోలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ ర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది బలరామ్ అని కొనియాడారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడంపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తరువాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని



సింగరేణిలోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని, 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశుపక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20వేల మొక్కల అరుదైన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. పర్యావరణం ప్రమాదంలో పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని, అది బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాక్ ఫర్ వాటర్ సంస్థ హైదరాబాద్కు చెందిన ప్రముఖ పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాలకు పెంపుదలకు చేపట్టిన నీటి బిందువు జలసింధువు కార్యక్రమంలో 62 చెరువులు నిర్మించడం కూడా ఒక గొప్ప పర్యావరణహిత చర్యగా ప్రశంసలు కురిపించారు. పర్యావరణ పరిరక్షణ నాయకత్వానికి గొప్ప ఉదాహరణ, అర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న సింగరేణిని ప్రశంసించారు. అలాగే సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు, ఉద్యోగులంతా దీనిపై తమ హర్షం వ్యక్తం చేశారు.

# మెళ్ళూరులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం





తూర్పుగోదావరి జిల్లా(బిక్కవోలు )చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 29..నిజం చెపుతాం న్యూస్... మండలం మెళ్లూరులో అనపర్తి టీడీపీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మనోజ్ రెడ్డి ప్రతీ ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అందజేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిరెడ్డి సత్యసాయిరాం, గ్రామ టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల చిన అచ్యుతరామయ్య (చినబాబులు )వట్టూరి అర్జున్, గంగుమళ్ళ శ్రీనివాస్, కొక్కిరిమెట్ల నరసింహరాజు, పాట్నీడి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.